4th ANNIVERSARY CELEBRATIONS
సూర్య జాతీయ తెలుగు దినపత్రిక తెలుగు

# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు




చంద్రబాబు సర్కార్ సంచలన నిర్ణయం..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 04 ఏప్రిల్, 2025 | సంపుటి : 04 / సంచిక : 62/ పేజీలు : 8 / వెల : రూ.5/-





## పదో తరగతి విద్యార్థులకు అలర్ట్..!!

ఫలితాలు వచ్చేది అప్పుడేనట..

పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమైనవి.. టెన్త్ ఫలితాల అనంతరం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకుంటారు.. అందుకే.. పదో తరగతి ఫలితాలపై ఉత్కంఠ నెలకొంటుంది.. కాగా.. తెలంగాణలో మార్చి 21న ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 2తో ముగిశాయి.

2

## బెల్టు షాపులపై కొరడా ఝుళిపించాల్సిందే

- నాటు సారా రహిత రాష్ట్రంగా ఏపీని మారుద్దామని పిలుపు
- నూతన ట్రాక్ అండ్ ట్రేస్ వ్యవస్థపై దృష్టి సారించాలి
- ఎక్సైజ్ శాఖ అధికారులతో గురువారం మంత్రి రవీంద్ర కీలక సమీక్ష
- నీరా సొసైటీలు, తాటి ఉత్పత్తుల అభివృద్ధికి కమిటీ ఏర్పాటు
- నూతన డిపోల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- ఎమ్మార్పీ ఉల్లంఘనలపైనా మంత్రి రవీంద్ర కీలక ఆదేశాలు జారీ
- మే 1 నాటికి కృష్ణా జిల్లాను నాటుసారా రహిత రాష్ట్రంగా మారుస్తా..
- టెక్కలి, గుడివాడ, రాయచోటిలో మద్యం డిపోలు ఏర్పాటు చేస్తాం
- నీరా సొసైటీల ఏర్పాటుపై పొరుగు రాష్ట్రాల్లో అధ్యయనం చేయాలి : మంత్రి కొల్లు రవీంద్ర



..2వ పేజీలో

## జేసీబీ పాలన పోయి.. పేదలకు పట్టాలిచ్చే...

# ప్రభుత్వం వచ్చింది..!!

రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే కీలక హామీ మంగళగిరి నుంచి ప్రారంభిస్తున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. అధికారంలో లేనప్పుడే సొంత ఖర్చులతో 26 సంక్షేమ పథకాలు అందజేసినట్లు గుర్తుచేశారు.

### 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమానికి ఆయన శ్రీకారం

- గోవిందు, సీతామహాలక్ష్మి దంపతులకు తొలి శాశ్వత ఇంటి పట్టా అందజేత
- రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే కీలక హామీ మంగళగిరి నుంచి ప్రారంభిస్తున్నందుకు సంతోషం
- అధికారంలో లేనప్పుడే సొంత ఖర్చులతో 26 సంక్షేమ పథకాలు అందజేసినట్లు గుర్తుచేశారు
- స్వచ్ఛతలో మంగళగిరి దేశంలో మొదటి స్థానంలో ఉండేలా కృషి చేస్తున్నాం
- మంత్రివర్గం సమావేశంలో ఆమోదం పొందిన 100 పడకల ఆసుపత్రికి త్వరలో శంకుస్థాపన చేస్తాం
- అంతిమంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడమే లక్ష్యం
- రెండున్నర దశాబ్దాల కలను ఎన్డీయే ప్రభుత్వం నెరవేర్చింది
- 1994లో కంప్యూటర్ అన్నం పెడుతుందా అని చాలా మంది ఎగతాళి చేశారు...
- ఇవాళ ఐటీ రంగంలో హైదరాబాద్‌లో ఎంత మంది పని చేస్తున్నారో మనం చూస్తూనే ఉన్నాం
- "రెడ్‌బుక్ కోసం పోలీసులు పనిచేస్తే తప్పేముంది?
- చట్టవిరుద్ధంగా పని చేసిన వారిని రెడ్‌బుక్‌లో చేర్చుతామని నాడు చెప్పా...
- రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం పోయి తిరిగి అంబేడ్కర్ రాజ్యాంగం అమలవుతోంది
- రెడ్‌బుక్ దెబ్బకి ఒకరికి గుండె పోటు వస్తే మరొకరు చెయ్యి విరగ్గొట్టుకున్నారు
- సొంత తల్లి, చెల్లికి సమాధానం చెప్పుకోలేని జగన్ ఇక ప్రజలకు ఏం చెప్తారు?
- వైకాపా కుట్రల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మంత్రి నారా లోకేశ్

2 లో

**మంగళగిరి:** రాష్ట్రంలో జేసీబీ పాలన పోయి పేదలకు పట్టాలిచ్చే ప్రభుత్వం వచ్చిందని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమానికి



ఆయన శ్రీకారం చుట్టారు. గోవిందు, సీతామహాలక్ష్మి దంపతులకు తొలి శాశ్వత ఇంటి పట్టా అందజేశారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే కీలక హామీ మంగళగిరి నుంచి ప్రారంభిస్తున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. అధికారంలో లేనప్పుడే సొంత ఖర్చులతో 26 సంక్షేమ పథకాలు అందజేసినట్లు గుర్తుచేశారు. స్వచ్ఛతలో మంగళగిరి

## వివేకా హత్య కేసు.. వైఎస్ షర్మిల

# కీలక వ్యాఖ్యలు

- వివేకా హత్య కేసులోని సాక్షులు ఒక్కొక్కరిగా ప్రాణాలు కోల్పోతున్నారు
- వివేకా కుమార్తె సునీతకు ఇద్దరు పిల్లలున్నారు.. ఆమె ప్రాణాలకు రక్షణ లేదు
- ఈ కేసులో నిందితులుగా ఉన్నవారు సునీతను ఏమైనా చేస్తారనే భయం ఉంది
- ఇటీవల నాకు తెలిసిన విషయాలు నన్ను ఆలోచింపజేస్తున్నాయి
- అవినాష్ బెయిల్ రద్దు పిటిషన్‌పై ప్రభుత్వ అఫిడవిట్‌లో పలు అంశాలు ఉన్నాయి
- విచారణ అధికారులను ఆయన పిలిపించుకొని బెదిరించారని అఫిడవిట్‌లో ఉంది
- తప్పుడు రిపోర్టుపై అధికారులతో అవినాష్ సంతకాలు చేయించినట్లుగా ఉంది
- అవినాష్ బెయిల్‌పై ఉన్నందునే సునీతకు న్యాయం జరగడం లేదు
- సాక్షులను బెదిరించి ఒత్తిడి తెస్తున్నా.. బెయిల్ రద్దు చేయట్లేదు..
- వివేకాను సునీత, ఆమె భర్త చంపించారని తప్పుడు రిపోర్టు ఇచ్చారు
- హత్య జరిగిన సమయంలో ఘటనాస్థలిలో ఉన్నది అవినాష్ రెడ్డే"

2 లో

**విజయవాడ:** మాజీ మంత్రి వివేకా నందరెడ్డి హత్య కేసుపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ఎంపీ అవినాష్‌రెడ్డి బెయిల్‌పై ఉంటూ సాక్షులను బెదిరిస్తున్నారని ఆరోపించారు. వివేకా హత్య కేసులోని సాక్షులు ఒక్కొక్కరిగా ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. "వివేకా కుమార్తె సునీతకు ఇద్దరు పిల్లలున్నారు. ఆమె ప్రాణాలకు రక్షణ లేదు. ఈ కేసులో నిందితులుగా ఉన్నవారు సునీతను ఏమైనా చేస్తారనే భయం ఉంది. ఇటీవల నాకు తెలిసిన విషయాలు నన్ను



ఆలోచింపజేస్తున్నాయి. అవినాష్ బెయిల్ రద్దు పిటిషన్‌పై ప్రభుత్వ



### కంచ గచ్చిబౌలిలోని భూముల వ్యవహారం.. సీఎం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు ఆదేశాలను

## పాటించాలి: కిషన్ రెడ్డి

కంచ గచ్చిబౌలిలోని భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు.. కీలక ఆదేశాలు జారీ చేసింది. రిజిస్ట్రార్ స్పాట్‌కి వెళ్లి రిపోర్ట్ అందించారని.. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు ప్రభుత్వ చర్యలు నిలిపివేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. పర్యావరణ, ఫారెస్ట్ అనుమతులు తీసుకున్నారా.. అత్యవసరంగా ఎందుకు పనులు చేపట్టారని ప్రశ్నించింది.

కంచ గచ్చిబౌలిలోని భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు.. కీలక ఆదేశాలు జారీ చేసింది. రిజిస్ట్రార్ స్పాట్‌కి వెళ్లి రిపోర్ట్ అందించారని.. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు ప్రభుత్వ చర్యలు నిలిపివేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. పర్యావరణ, ఫారెస్ట్ అనుమతులు తీసుకున్నారా.. అత్యవసరంగా ఎందుకు పనులు చేపట్టారని ప్రశ్నించింది. అఫిడవిట్ దాఖలు చేయాలని తెలంగాణ సీఎస్‌ను ఆదేశించింది. ఏదైనా ఉల్లంఘన జరిగితే సీఎస్‌దే బాధ్యత అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఒక్క రోజులో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని.. తమ ప్రశ్నలకు సీఎస్ సమాధానం చెప్పాలని సుప్రీం ఆదేశించింది. వీటన్నింటిపై అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణను ఈ నెల 16కి

..2వ పేజీలో


## మంత్రులు, ఎమ్మెల్యేలు 'పల్లె నిద్ర'..

# చేయాలి

### సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

- నెలలో నాలుగురోజులపాటు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలి
- ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు చెప్పాలి
- రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో నాలుగో వంతు కూడా పొరుగు రాష్ట్రాల్లో అమలు కావడం లేదు
- ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- మరోవైపు రుషికొండ ప్యాలెస్‌పై మంత్రులతో సీఎం చర్చ
- జగన్ హయాంలో నిర్మించిన భవనాలను ఏం చేయాలన్నదానిపై చర్చలు
- పాస్టర్ ప్రవీణ్ మృతిని వ్యవహారంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వైకాపా వ్యవహరిస్తోంది
- సీసీ కెమెరాల్లో ఒక్కో అంశం బయటకు వస్తోంది
- ప్రవీణ్ మృతి కేసు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి
- అప్రమత్తంగా లేకుంటే బాబాయ్ గొడ్డలి, కోడికత్తి తరహాలో అన్నీ మనపైనే వేస్తారు
- సోషల్ మీడియా పోస్టులను వక్రీకరించి చెడు సందేశాలు వ్యాప్తి చేస్తున్నారు
- అన్నింటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొడతాం : సీఎం చంద్రబాబు

2 లో



**అమరావతి :** ఏపీ క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో సీఎం చంద్రబాబు సుదీర్ఘంగా మాట్లాడారు. మంత్రులు, ఎమ్మెల్యేలు గ్రామాల్లో 'పల్లె నిద్ర' చేయాలని దిశానిర్దేశం చేశారు. నెలలో నాలుగురోజులపాటు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు చెప్పాలన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో నాలుగో వంతు కూడా పొరుగు రాష్ట్రాల్లో అమలు కావడం లేదని చెప్పారు. ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం సూచించారు. మరోవైపు రుషికొండ ప్యాలెస్‌పై మంత్రులతో సీఎం చర్చించారు. జగన్ హయాంలో నిర్మించిన భవనాలను ఏం చేయాలన్నదానిపై చర్చించారు. మొదట మంత్రులంతా ఆ ప్యాలెస్‌ను సందర్శించాలన్నారు. ఆ తర్వాత ఏం చేద్దామనే అంశంపై అభిప్రాయాలు చెప్పాలని మంత్రులకు చంద్రబాబు సూచించారు. పాస్టర్ ప్రవీణ్ మృతిని వ్యవహారంలో ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వైకాపా వ్యవహరిస్తోందని సీఎం మండిపడ్డారు. సీసీ కెమెరాల్లో ఒక్కో అంశం బయటకు వస్తోందని చెప్పారు. "ప్రవీణ్ మృతి కేసు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అప్రమత్తంగా లేకుంటే బాబాయ్ గొడ్డలి, కోడికత్తి తరహాలో అన్నీ మనపైనే వేస్తారు. చేసిన మంచి చెప్పుకోవడానికి

# జేసీబీ పాలన పోయి.. పేదలకు పట్టాలిచ్చే ప్రభుత్వం వచ్చింది

**(మొదటిపేజి తరువాయి)** దేశంలో మొదటి స్థానంలో ఉండేలా కృషి చేస్తున్నామన్నారు. ఇటీవల మంత్రివర్గం సమావేశంలో ఆమోదం పొందిన 100 పడకల ఆసుపత్రికి త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. అంతిమంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడమే లక్ష్యమని తెలిపారు. రెండున్నర దశాబ్దాల కలను ఎన్డీయే ప్రభుత్వం నెరవేర్చిందని చెప్పారు. విజనరీకి, ప్రిజనరీకి చాలా తేడా ఉందని వ్యాఖ్యానించారు. 1994లో కంప్యూటర్ అన్నం పెడుతుందా అని చాలా మంది ఎగతాళి చేశారని.. ఇవాళ ఐటీ రంగంలో హైదరాబాద్‌లో ఎంత మంది పని చేస్తున్నారో మనం చూస్తూనే ఉన్నామన్నారు. “రెడ్‌బుక్ కోసం పోలీసులు పనిచేస్తే తప్పేముంది? చట్టవిరుద్ధంగా పని చేసిన వారిని రెడ్‌బుక్‌లో చేర్చుతామని నాడు చెప్పా. ఇప్పుడు పోలీసులు



చట్ట ప్రకారం పనిచేస్తున్నారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం పోయి తిరిగి అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతోంది. రెడ్‌బుక్ దెబ్బకి ఒకరికి గుండె పోటు వస్తే మరొకరు చెయ్యి విరగ్గొట్టుకున్నారు. వైకాపా కుట్రల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కుల, మత ప్రాంత విద్వేషాలు రెచ్చగొట్టడంలో ఆ పార్టీ నేతలు ఆరితేరారు. అందుకే పాస్టర్ ప్రవీణ్ మరణం దర్యాప్తుపై ఆయన కుటుంబసభ్యులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నా, వైకాపా రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోంది. రానున్న రోజుల్లో మరిన్ని కుట్రలకు ఆ పార్టీ వెనుకాడదు. సొంత తల్లి, చెల్లికి సమాధానం చెప్పుకోలేని జగన్ ఇక ప్రజలకు ఏం చెప్తారు?” అని లోకేశ్ ప్రశ్నించారు.

## వివేకా హత్య కేసు.. వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు


**(మొదటిపేజి తరువాయి)** అఫిడవిట్‌లో పలు అంశాలు ఉన్నాయి. విచా రణ అధికారులను ఆయన పిలిపించు కొని బెదిరించారని అఫిడవిట్‌లో ఉంది. తప్పుడు రిపోర్టుపై అధికారులతో అవి నాష్ సంతకాలు చేయించినట్లుగా ఉంది. అవినాష్ బెయిల్‌పై ఉన్నందునే సునీతకు న్యాయం జరగడం లేదు. సాక్షులను బెదిరించి ఒత్తిడి తెస్తున్నా.. బెయిల్ రద్దు చేయట్లేదు. వివేకాను సునీత, ఆమె భర్త చంపించారని తప్పుడు రిపోర్టు ఇచ్చారు. హత్య జరిగిన సమయంలో ఘటనాస్థలిలో ఉన్నది అవినాష్ రెడ్డే” అని వైఎస్ షర్మిల అన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు అలర్ట్..!!

**ఫలితాలు వచ్చేది అప్పుడేనట..**

**పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమైనవి.. టెన్త్ ఫలితాల అనంతరం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకుంటారు.. అందుకే.. పదో తరగతి ఫలితాలపై ఉత్కంఠ నెలకొంటుంది.. కాగా.. తెలంగాణలో మార్చి 21న ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 2తో ముగిశాయి.**

పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమైనవి.. టెన్త్ ఫలితాల అనంతరం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు పలు కీలక నిర్ణయాలు




తీసుకుంటారు.. అందుకే.. పదో తరగతి ఫలితాలపై ఉత్కంఠ నెలకొంటుంది.. కాగా.. తెలంగాణలో మార్చి 21న ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 2 (బుధవారం)తో ముగిశాయి. మొత్తం 2,650 కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు నిర్వహించగా.. దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు తెలుస్తోంది.. పలు ప్రాంతాల్లో క్వశ్చన్ పేపర్ లీకేజీ ఘటనలు మినహా పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో.. తెలంగాణ ఎస్సెస్సీ బోర్డు మురీల్యాంకనం నిర్వహించేందుకు సిద్ధమవుతుంది. పరీక్షలను నిర్వహించిన ప్రభుత్వ పరీక్షల డైరెక్టరేట్ ఏప్రిల్ 7 నుండి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 19 శిబిరాల్లో సమాధాన పత్రాల స్పాట్ మూల్యాంకనాన్ని నిర్వహించనుంది. దీని తర్వాత ఫలితాలు వెలువడనున్నాయి.. మూల్యాంకనం పూర్తవ్వడానికి దాదాపు 20 రోజులు పడుతుంది. ఆ తర్వాత ఫలితాలను వెల్లడించనున్నారు. అయితే.. పరీక్ష ముగిసిన ఒక నెలలోపు ఫలితాలను వెల్లడించినట్లు ఒక సీనియర్ అధికారి తెలిపారు. టెన్త్ పరీక్షలు పూర్తికావటంతో ఫలితాలు ఎప్పుడు విడుదలవుతాయనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. అయితే, టెన్త్ ఫలితాలు ఏప్రిల్ చివరి వారంలో లేదా మే నెలలో వెల్లడించే అవకాశం ఉన్నట్లు సమాచారం.. తెలంగాణ టెన్త్ ఫలితాల కోసం అధికారిక వెబ్‌సైట్ https://www.bse.telangana.gov.in లో తనిఖీ చేసుకోవచ్చు. ఈసారి రాష్ట్ర ప్రభుత్వం గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేసి విద్యార్థులకు మార్కులు కేటాయిస్తుంది. ఎక్స్‌టర్నల్ పరీక్షలకు 80 మార్కులు, ఇంటర్నల్ పరీక్షలకు 20 మార్కులు కేటాయించారు. ప్రస్తుతం.. ఓరియంటల్ సైన్స్‌కు సంబంధించిన రెండు పరీక్షలు ఈ నెల 3, 4 తేదీల్లో జరుగుతాయని.. వాటికి కొద్ది మంది మాత్రమే హాజరవుతారని అధికారులు తెలిపారు.

## చంద్రబాబు సర్కార్ సంచలన నిర్ణయం..

**పల్లె వెలుగు స్వర్ణగ్రామం కార్యక్రమానికి శ్రీకారం..**

గ్రామ బాటే.. అభివృద్ధికి రాచబాట అంటూ ఏపీ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. పల్లె వెలుగు స్వర్ణగ్రామం కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతోంది. దీంతో పాటు మరికొన్ని ముఖ్య నిర్ణయాలు తీసుకుంది చంద్రబాబు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం..

చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురువారం సమావేశమైన ఏపీ కేబినెట్.. పలు కీలక



అంశాలకు ఆమోదం తెలిపింది. పల్లె వెలుగు స్వర్ణగ్రామం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పల్లె వెలుగు స్వర్ణగ్రామం పేరుతో పల్లెకు పోదాం ఛలో ఛలో అంటోంది ఏపీ ప్రభుత్వం. 2 రాత్రులు, 3 పగళ్లు IASలు ప్రజలతో మమేకమవ్వాలి. ప్రజాప్రతినిధులు కూడా నెలకు 4 రోజులు పల్లె నిద్ర చేసి పల్లెల్లో సమస్యలు పరిష్కరించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం.. ప్రజాప్రతినిధులతోపాటు.. ముఖ్యకార్యదర్శులు కూడా పల్లెనిద్రలో పాల్గొని.. పలు సమస్యలు పరిష్కరించడం, అలాగే అభివృద్ధికి రూట్ మ్యాప్ తదితర అంశాలపై చర్చించనున్నారు.

**రూ.710కోట్ల హడ్కో రుణానికి ప్రభుత్వం గ్యారంటీ...** త్రీ స్టార్, ఆ పైబడిన హోటళ్లకు బార్ లైసెన్స్ ఫీజును కూడా భారీగా తగ్గించింది. గతంలో ఈ ఫీజు 65లక్షలు ఉంటే.. ఇప్పుడు 25 లక్షలకు తగ్గించింది. 710కోట్ల రూపాయల హడ్కో రుణానికి ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చింది. నాగార్జునసాగర్ బ్రాంచ్ కెనాల్ రిటైనింగ్ వాల్ నిర్మాణ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ముఖ్యంగా జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు చేసి కేంద్రం సహకారంతో బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మించబోతోంది ఏపీ ప్రభుత్వం.

**నోడల్ ఏజెన్సీగా డ్రోన్ కార్పొరేషన్..** ఇప్పటివరకూ స్టేట్ ఫైబర్‌నెట్‌లో భాగంగా ఉన్న డ్రోన్ కార్పొరేషన్‌ను విడదీసింది. రాష్ట్రంలో డ్రోన్ సంబంధిత అంశాలన్నింటికీ నోడల్ ఏజెన్సీగా ఏపీడీసీ వ్యవహరించనుంది.

**మరో ప్రైవేట్ పోర్ట్...** మరోవైపు అనకాపల్లిలోని డీ.ఎల్.పురం దగ్గర మరో ప్రైవేట్ పోర్ట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ అవసరాల కోసం ఈ పోర్ట్‌ను ప్రభుత్వం నిర్మిస్తోంది. రాష్ట్రంలో 55వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్న ఆర్సెలార్ మిట్టల్.. 2029నాటికి స్టీల్ ఉత్పత్తి ప్రారంభించనుంది.

## మంత్రులు, ఎమ్మెల్యేలు ‘పల్లె నిద్ర’ చేయాలి

**(మొదటిపేజి తరువాయి)** ఇబ్బందులు పడుతుంటే.. లేని నిందలు వేసేందుకు కుట్ర చేస్తున్నారు. సోషల్ మీడియా పోస్టులను వక్రీకరించి చెడు సందేశాలు వ్యాప్తి చేస్తున్నారు. అన్నింటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొడతాం”అని చంద్రబాబు పేర్కొన్నారు.

## కంచ గచ్చిబౌలిలోని భూముల వ్యవహారం.. సీఎం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించాలి: కిషన్ రెడ్డి

**(మొదటిపేజి తరువాయి)**

వాయిదా వేసింది. కాగా.. సుప్రీంకోర్టు ఆదేశాలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల పచ్చదనాన్ని కాపాడటంపై తక్షణ స్టే మంజూరు చేయడం, సకాలంలో జోక్యం చేసుకున్నందుకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సుప్రీంకోర్టుకు కృతజ్ఞతలు తెలిపారు. 2016 నుంచి IUCN (ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్) రెడ్ లిస్ట్ కింద వర్గీకరించిన స్టార్ తాబేలుతో సహా గొప్ప జీవవైవిధ్యం ఉన్న ఈ ప్రాంతంలోని అనేక జంతు, వృక్ష జాతుల రక్షణలో ఇది మొదటి అడుగు.. సుప్రీం కోర్టు ఉదయం ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వు ఉన్నప్పటికీ, కంచ గచ్చిబౌలి ప్రాంతంలో సుప్రీంకోర్టు ఆదేశానికి విరుద్ధంగా చెట్ల నరికివేతతో సహా భారీ కార్యకలాపాలు ఇప్పటికీ చేపట్టడం దురదృష్టకరం.. అంటూ కిషన్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ నివేదిక ద్వారా కోర్టు స్వయంగా చూసిన దాని ప్రకారం.. గత 3 రోజులుగా దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో అనేక చెట్లు నరికివేశారు.. పెద్ద సంఖ్యలో యంత్రాలను మోహరించి దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో కార్యకలాపాలు చేస్తున్న దృశ్యం కనిపించింది. ఆ ప్రాంగణంలో నెమళ్ళు %-% జింకలు కనిపించినందున, కోర్టు సుమోటో రిట్ పిటిషన్‌ను నమోదు చేయడం సముచితమని భావించింది.. దీని ద్వారా ఈ క్రింది ప్రశ్నలపై సమాధానం దాఖలు చేయాలని తెలంగాణ ప్రధాన కార్యదర్శిని ఆదేశించిందని.. దీనికి సంబంధించిన వివరాలను కిషన్ రెడ్డి ప్రకటనలో వివరించారు. 1. ఆరోపించిన అటవీ ప్రాంతం నుండి చెట్ల తొలగింపుతో సహా విధ్వంసక కార్యకలాపాలను చేపట్టాల్సిన అత్యవసర పరిస్థితి 2. అటువంటి కార్యకలాపాల కోసం, రాష్ట్రం పర్యావరణ ప్రభావ అంచనా ధృవీకరణ పత్రాన్ని ఎంచుకున్నదా లేదా అనే దానిపై నిర్ణయం తీసుకున్నదా లేదా అనే దానిపై నిర్ణయం తీసుకున్నదా. 3. అటవీ అధికారుల నుండి లేదా మరే ఇతర అధికారుల నుండి అవసరమైన అనుమతిని ఎంచుకున్నదా లేదా అనే దానిపై నిర్ణయం తీసుకున్నదా. 4. నరికివేయబడిన చెట్లకు సంబంధించి రాష్ట్రం తీసుకోవలసిన తదుపరి చర్యలు

సుప్రీంకోర్టు తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు రాష్ట్రం ఇప్పటికే ఉన్న చెట్ల రక్షణ తప్ప మరే విధమైన కార్యకలాపాలను చేపట్టకూడదని స్పష్టంగా పేర్కొంది.. ఆ ఆదేశాన్ని నిజమైన స్ఫూర్తితో పాటించకపోతే, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యత వహిస్తారని.. వారిపై చర్యలు తీసుకుంటారని పేర్కొంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వ్యక్తిగత అహాన్ని పక్కనపెట్టి సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించాలని అభ్యర్థిస్తున్నట్లు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ పర్యావరణ వ్యతిరేక చర్యకు నిరసన తెలిపినందుకు అరెస్టు చేసినా లేదా చట్టవిరుద్ధంగా నిర్బంధించబడిన వారందరినీ విడుదల చేయాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

**ఏప్రిల్ 7 వరకు చెట్లు కొట్టేయవద్దు: హైకోర్టు**

మరోవైపు, కంచ గచ్చిబౌలి భూముల్లో ఈ నెల 7 వరకు చెట్లు కొట్టేయవద్దని హైకోర్టు ఆదేశించింది. విచారణను ఈ నెల 7కు వాయిదా వేసింది. కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ.. చెట్ల కొట్టివేత కొనసాగుతోందని పిటిషనర్ తరపు లాయర్ కోర్టుకు ఆధారాలు సమర్పించారు. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అయితే.. కోర్టు ఎలాంటి ఆదేశాలు ఇస్తుందన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

## భారీ వర్షం ధాటికి పెచ్చులూడిన చార్మినార్

**భాగ్యలక్ష్మి ఆలయం వైపు పడిన పెచ్చులు**

హైదరాబాద్‌లో గురువారం వర్షం దంచికొట్టింది. నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం పడింది. చార్మినార్ ప్రాంతంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. వర్ష ప్రభావం కారణంగా చారిత్రక కట్టడం చార్మినార్ పెచ్చులు ఊడిపడ్డాయి. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. భాగ్యలక్ష్మి దేవాలయం వైపున ఉన్న మినార్‌లో పై కప్పు నుంచి పెచ్చులు ఊడిపడ్డాయి. ఈ దృశ్యాలు...





హైదరాబాద్‌లో గురువారం వర్షం దంచికొట్టింది. నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం పడింది. చార్మినార్ ప్రాంతంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. వర్ష ప్రభావం కారణంగా చారిత్రక కట్టడం చార్మినార్ పెచ్చులు ఊడిపడ్డాయి. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. భాగ్యలక్ష్మి దేవాలయం వైపున ఉన్న మినార్‌లో పై కప్పు నుంచి పెచ్చులు ఊడిపడ్డాయి. ఈ దృశ్యాలు సామాజిక మాద్యమాల్లో వైరల్‌గా మారాయి. గతంలో కూడా భారీ వర్షాల నేపథ్యంలో ఇదే మినార్ పైభాగం నుంచి పెచ్చులు ఊడిపడిన విషయాన్ని స్థానికులు గుర్తు చేస్తున్నారు. చార్మినార్ కు నాలుగు మినార్‌లు ఉండగా, వాటిలో ఓ మినార్‌కు పగుళ్లు ఏర్పాడ్డాయి. గతంలో ఒక మినార్ పెచ్చులు ఊడి నేలపై పడిపోయాయి. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు కట్టడాన్ని పరిశీలించారు. అనంతరం మరమ్మతు చర్యలు చేపట్టారు. గోల్కొండ పాలకుడు మొహమ్మద్ కులీ కుతుబ్ షా 1591లో చార్మినార్ ను నిర్మించారు. క్రీస్తుశకం 1591లో ప్లేగు వ్యాధి నివారణకు గుర్తుగా ఈ కట్టడాన్ని నిర్మించినట్లుగా చెబుతారు. చార్మినార్‌కి ఇలా పెచ్చులూడటం ఇదే తొలిసారి కాదు. గత 20-30 సంవత్సరాల్లో అనేకసార్లు చార్మినార్ నుంచి పెచ్చులు ఊడి పడ్డాయి. నిజానికి చార్మినార్ ప్రధాన కట్టడానికి సమస్య లేకపోయినా, చుట్టూ ఉండే సున్నపు మిశ్రమంతో చేసిన అదనపు నిర్మాణాలు కొంత కాలంగా దెబ్బతింటూ వస్తున్నాయి. భారత పురావస్తు శాఖ దీనికి మరమ్మతులు చేపడుతూనే ఉంది. అయితే తాజాగా కురిసిన భారీ వర్షానికి పెచ్చులు ఊడిపడటం మరింత ఆందోళన రేకెత్తిస్తోంది.

## బెల్టు షాపులపై కొరడా ఝుళిపించాల్సిందే

**నాటు సారా రహిత రాష్ట్రంగా ఏపీని మారుద్దామని పిలుపు**

**నూతన ట్రాక్ అండ్ ట్రేస్ వ్యవస్థపై దృష్టి సారించాలి**

**ఎక్సైజ్ శాఖ అధికారులతో గురువారం మంత్రి రవీంద్ర కీలక సమీక్ష**

**నీరా సొసైటీలు, తాటి ఉత్పత్తుల అభివృద్ధికి కమిటీ ఏర్పాటు**

**నూతన డిపోల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**

**ఎమ్మార్పీ ఉల్లంఘనలపైనా మంత్రి రవీంద్ర కీలక ఆదేశాలు జారీ**

**మే 1 నాటికి కృష్ణా జిల్లాను నాటుసారా రహిత రాష్ట్రంగా మారుస్తా..**

**టెక్కలి, గుడివాడ, రాయచోటిలో మద్యం డిపోలు ఏర్పాటు చేస్తాం**

**నీరా సొసైటీల ఏర్పాటుపై పొరుగు రాష్ట్రాల్లో అధ్యయనం చేయాలి**

**: మంత్రి కొల్లు రవీంద్ర**



**అమరావతి:** బెల్టు షాపులపై కొరడా ఝుళిపించాల్సిందేనని ఏపీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. నాటు సారా రహిత రాష్ట్రంగా ఏపీని మారుద్దామని పిలుపునిచ్చారు. నూతన ట్రాక్ అండ్ ట్రేస్ వ్యవస్థపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఎక్సైజ్ శాఖ అధికారులతో గురువారం మంత్రి రవీంద్ర కీలక సమీక్ష నిర్వహించారు. నీరా సొసైటీలు, తాటి ఉత్పత్తుల అభివృద్ధికి కమిటీ ఏర్పాటు చేయబోతున్నట్లు మంత్రి వివరించారు. నూతన డిపోల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. డీ అడిక్షన్ కేంద్రాలు, నూతన బ్రాండ్ల పరిచయం, ఎమ్మార్పీ ఉల్లంఘనలపైనా మంత్రి రవీంద్ర కీలక ఆదేశాలు జారీ చేశారు. “ మే 1 నాటికి కృష్ణా జిల్లాను నాటుసారా రహిత రాష్ట్రంగా మారుస్తా. టెక్కలి, గుడివాడ, రాయచోటిలో మద్యం డిపోలు ఏర్పాటు చేస్తాం. నీరా సొసైటీల ఏర్పాటుపై పొరుగు రాష్ట్రాల్లో అధ్యయనం చేయాలి. మైక్రో బ్రేవరీ పాలసీ సిద్ధం చేయాలి” అని అధికారులను ఆదేశించారు. ఈ నెల 9న తిరుపతిలో రాష్ట్రస్థాయి ఎక్సైజ్ అధికారుల సమీక్ష, 10న అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో మద్యం డిపోల ఆవిష్కరణ చేయనున్నట్లు మంత్రి వివరించారు.

## భోగాపురంలో రెవెన్యూ దస్త్రాల ట్యాంపరింగ్..

**కలెక్టర్ ఆగ్రహం**

**భోగాపురం:** రెవెన్యూ దస్త్రాలు తనిఖీ చేస్తున్న క్రమంలో రికార్డుల ట్యాంపరింగ్ వెలుగులోకి వచ్చింది. విజయనగరం జిల్లా భోగాపురం మండలంలో రెవెన్యూ దస్త్రాలను కలెక్టర్ అంబేడ్కర్ గురువారం పరిశీలించారు. ఎఫ్‌సీవో రికార్డుల్లో కవులవాడకు సంబంధించినవి ట్యాంపరింగ్ జరిగినట్లు గుర్తించారు. సర్వే నెం.128కి చెందిన వివరాలతో 2 పేజీల ట్యాంపరింగ్ జరిగినట్లు తెలుసుకున్నారు. తొలగించిన 2 పేజీల స్థానంలో కొత్త పేజీలు పెట్టి.. రికార్డుల్లో వివరాలను మార్చినట్లు నిర్ధరించారు. వివరాలు మార్చి.. డీ పట్టాలు జారీ చేసినట్లు గుర్తించిన అంబేడ్కర్.. రెవెన్యూ దస్త్రాల ట్యాంపరింగ్‌పై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసి.. క్రిమినల్ చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు.

## పుట్టిన రోజున సందర్భంగా అన్నదానం

**జగ్గయ్యపేట ఏప్రిల్ 03 సూర్య న్యూస్** : స్థానిక శ్రీ వాసవి సేవా సమితి వారి అధ్వర్యంలో జగ్గయ్యపేట స్టీల్ కోట్లల సెంటర్ నందు ఏర్పాటు చేసిన 100రోజుల



చలివేంద్రములో కీ శే అత్తులూరి వెంకట అప్పారావు మనవడు అత్తులూరి వెంకట విశ్వనాథ్ ,కావ్యల కుమారుడు చిరంజీవి వెంకట మెరీక్షిత్ పుట్టినరోజు సందర్భంగా గురువారం అన్నప్ర సాదం వితరణ చేశారు. శ్రీ వాసవి సేవా సమితి ఎన్టీఆర్ జిల్లా గౌరవాధ్యక్షులు పేరూరినరసింహా రావు,జిల్లా వాసవి సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శి కోశాధికారులు యన్నాకుల రాంబాబు, పెనుగొండ రామకృష్ణ, కంభంపాటి రవికుమార్, ఏపిఎంపిఏ జగ్గయ్యపేట నియోజకవర్గం అధ్యక్షులు కాకరపర్తి వెంకట రమేష్, వాసవి క్లబ్ ప్రతినిధులు కర్లపాటి వెంకటేశ్వర్లు ( కొండ), రాయపూడి శ్రీకాంత్ చేతుల మీదుగా అన్నప్రసాద వితరణ చేశారు, వాసవి సేవా సమితి కమిటీల సభ్యులు మరియు మిత్రులు పాల్గొన్నారు .

## ఉరుముల మెరుపుల వర్షానికి...
# స్పృహ కోల్పోయారు

**సి.బెలగల్ ఏప్రిల్ 03 సూర్య న్యూస్** : మండలంలో బుధవారం మధ్యాహ్నం గాలుల,ఉరుముల,మెరుపుల వర్షానికి తల దాచుకోవడానికి స్థానిక ఎనగండ్ల క్రాస్ రోడ్డు







దగ్గర ఉన్న బస్టాండ్ లోకి దాదాపుగా 60 మంది ప్రజలు ఉన్నారు. అయితే వర్షం ఎక్కువ కావడంతో ఉరుములు మెరుపులు, పిడుగులతో భారీ వర్షం కురిసిన సంగతి తెలిసిందే అకస్మాత్తుగా బస్టాండ్ సమీపంలో మెరుపులు పడగా మెరుపులకు బస్టాండ్ లో ఉన్న సి.బెళగల్ మండలంలో ఉపాధి హామీ సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్ సుధాకర్ యనగండ్ల గ్రామానికి చెందిన స్కూల్ కమిటీ ఛైర్మన్ రాఘవేంద్ర బిజినెస్ కరస్పాండెంట్ గా విధులు నిర్వహిస్తున్న దేవవరం అనుగొండ గ్రామానికి చెందిన లక్ష్మన్న, తదితరులకు ఉరుములు పడగ శాఖకు గురయ్యారు దాదాపుగా స్పృహ కోల్పోయారు విషయం తెలుసుకున్న మండల స్థాయి అధికారులు ఎంపీడీవో రానేమ్మ, ఎమ్మార్వో పురుషోత్తముడు, ఏపీవో రామన్న, సి.బెళగల్ ఎస్సై తిమ్మారెడ్డి, తదితర మండల స్థాయి అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గురైన వ్యక్తులను మండల టిడిపి నాయకులు పోలకల్ తిమ్మప్ప కారులో కర్నూల్ ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ కు తరలించగా మార్గమధ్యంలో సల్కాపురం గ్రామంలో అంబులెన్స్ రాగా అంబులెన్స్ లోకి గాయపడిన వారిని అంబులెన్స్ లో తరలించారు. చికిత్స నిమిత్తం హాస్పిటల్ లో చేరి చికిత్స తీసుకుంటున్నారు. కోసమేరుపు ఏమిటి అంటే మండలంలో దాదాపుగా మూడు అంబులెన్స్ లో అందుబాటులో ఉండగా అంబులెన్స్కు ఫోన్ చేయగా ఎవరు కూడా లిఫ్ట్ చేయకపోవడం ఒక్క అంబులెన్స్ కూడా రాకపోవడంతో కర్నూలు నుండి అంబులెన్స్ రావడం ఒక విశేషం..

## సన్న బియ్యంతో నిరుపేదల
# ఇంట్లో ఆనందం

**జగ్గుతండలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం**

**మహబూబాబాద్ ఏప్రిల్ 03 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా పంపిణీ చేయడంతో నిరుపేదల ఇంట్లో ఆనందం కలుగుతుందని





సొసైటీ ఛైర్మన్ మూల మధుకర్ రెడ్డి అన్నారు. గురువారం బయ్యారం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అమలుపరుస్తున్న నిరుపేదలకు సన్న బియ్యం పథకాన్ని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకాన్ని జగ్గుతండ గ్రామంలో పాక్స్ ఛైర్మన్ మూల మధుకర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సన్న బియ్యం శ్రీమంతులే కాదు పేదలు కూడా సన్న బియ్యం తినాలన్నది ప్రజా ప్రభుత్వ ఆకాంక్ష అని ఆహార భద్రత చట్టం తీసుకువచ్చి,రేషన్ షాపులు ప్రారంభించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని,దేశంలోనే పేదలకు సన్న బియ్యం ఇస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానిదే.పండుగనాడే కాదు..పేదలు ప్రతిరోజూ సన్న బియ్యం తినాలన్న సంకల్పంతో సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టాం.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,10 లక్షల ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 లకే గ్యాస్ సిలిండర్, 2 లక్షల రుణమాఫీ,వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ పథకాలను ఇప్పటికే ప్రారంభించాం.ప్రతినెల రేషన్ కార్డుల ద్వారా సన్నబియాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.కొత్త రేషన్ దరఖాస్తు చేసుకున్న వారికీ ఈనెల చివరి వరకు కొత్త రేషన్ కార్డులను వారికి అందజేయడం జరుగుతుందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి జరుగుతుంది, ఎవరికైనా అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారు,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల కోసం అప్లికేషన్ లు పెట్టుకోవచ్చు,సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి తమ్మిశెట్టి వెంకటపతి,మంద నాగరాజు,గుంజ వీరస్వామి,కొండపల్లి లక్ష్మి,ఎల్లవుల మల్లయ్య,పగడాల శ్రీను, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.


# జోరుగా ఇసుక దందా...!

### నిఘా నీడనే మాకు కొండంత అండ ...వాగులోని ఇసుక తోడు తోడేస్తున్న తోడేళ్లు

### అనుమతి లేకుండా ఇసుక రవాణా.. పట్టించుకోని జిల్లా యంత్రాంగం..?

**మహబూబాబాద్ ఏప్రిల్ 03 సూర్య న్యూస్:** మండలంలో ఇసుక అక్రమార్కులు నిఘా నీడలోనే అందరు చూస్తుండగానే,వాగులోని వంకలలోని ఇసుకను రాత్రి సమయంలో తోడేస్తూ ఉన్నారు. ఇసుక అక్రమార్కులకు అధికారులు అండగా కొమ్ముకాయడంతో రాత్రి అయితే చాలు ఇసుక ఎక్కడుందో అక్కడ ఇసుక ట్రాక్టర్ లో అక్రమార్కులు అక్కడ వాలుతూ .. తోడేళ్ల ఇసుక తోడేస్తున్నారు. వివరాల్లోనికి వెళితే కొరివి, బయ్యారం మండలం సరిహద్దు గ్రామాలు అడ్డుగా ఉన్న పాకాల వాగులో గత కొన్ని రోజులుగా ఇసుక అక్రమార్కులు యదేచ్ఛగా ఇసుకను ట్రాక్టర్లకు నింపి దంపులుగా చేస్తూ, ఇండ్ల నిర్మాణ దారులకు, సిమెంట్ బ్రిక్ లకు రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.కొరవి మండలం బంగారు గూడెం ,చౌటు తండా , బయ్యారానికి చెందిన కొంతమంది బడా నేతలు,కొంతమంది పత్రికా విలేకరుల ముసుగులో ఇసుక రవాణాకు ఆజ్యం పోస్తూ ఇదేచ్ఛగా తమ కార్యకలాపాలను నిర్వహిస్తూ ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి .ఇదంతా అధికారులకు తెలిసి నడుస్తుందా..లేక తెలియక నడుపుతున్నారా.. అనే అనుమానాలు మండలంలో చర్చ అనే అంశంగా మారింది. పాకాల ,పాలవాగులలో ఇసుక ను యదేచ్ఛగా తరలిస్తున్నారు. దీనిపై అధికారులు తమ పరిధి





కాదంటే, కాదంటూ.. రెవిన్యూ మీద, పోలీసులు, పోలీసుల మీద రెవెన్యూ, ఒకరిపై ఒకరు తమ పరిధిని కాదంటూ నిద్ర మత్తులో ఉంటూ, నిఘా నీడ ఉండటంతో ఇసుక అక్రమార్కులకు మూడు పువ్వులు ఆరుకాయలుగా తమ ఇసుక అక్రమ వ్యాపారం జోరుగా కొనసాగిస్తున్నారు.దీనితో జిల్లా యంత్రాంగం పట్టించుకోక పోవడంతో ఇసుక అక్రమ రవాణా వారికి అడ్డు అదుపు లెకుండా పోయిందనే విమర్శలు ఉన్నాయి. ఇసుక అక్రమార్కులు గతంలో పార్టీ లో నాయకుల ముసుగులో దాడులు నిర్వహించారు.ఇసుక అక్రమార్కులు ఎంతటికైనా తెగిస్తారనే ఆరోపణలు ఉన్నాయి.అధికారుల ఉదాసీనత అక్రమార్కులకు వరంగా మారింది.దీనిపై బయ్యారం తహసిల్దార్ బి విజయ వివరణ కోరగా పాకాల వాగు తమ హద్దులోకి రాదని కొరివి మండలానికి చెందినదిగా, అక్కడ అధికారులు చూసుకోవాలని తెలిపారు. దీనిపై ఎస్సై తిరుపతిని వివరణ త్వరగా పాకాల వాగులో కొరివి బయ్యారం సరిహద్దు చెందినదిగా ఇది రెండు మండలాల రెవెన్యూ పరిధిలోకి వస్తుంది అది వారే చూసుకోవాలని తెలిపారు.

## గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి
# కొలుసు పార్థసారథి పర్యటన

**హౌసింగ్ కాలనీలను పరిశీలించి సమీక్ష చేయనున్న మంత్రి**

**నెల్లూరు ఏప్రిల్ 03సూర్య న్యూస్ :** రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శుక్రవారం జిల్లాలో పర్యటించనున్నారు.శుక్రవారం ఉదయం



8.30 గంటలకు నెల్లూరు రూరల్ మండలం అల్లీపురం లోని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నివాసానికి మంత్రి పార్థసారథి చేరుకుంటారు. అనంతరం 9.30 గంటలకు ఎమ్మెల్యే సోమిరెడ్డి తో కలిసి తోటపల్లి గూడూరు మండలం వరిగొండ గ్రామంలోని హౌసింగ్ లేఅవుట్ ను మంత్రి పరిశీలించి లబ్ధిదారులతో ముమేకమవుతారు. ఉదయం 11:30 గంటలకు మంత్రి పార్థసారథి పొదలకూరు చేరుకుంటారు. పొదలకూరులో హౌసింగ్ లేఅవుట్ ను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడతారు. మధ్యాహ్నం ఒంటిగంటకు నెల్లూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. సమావేశం అనంతరం నెల్లూరు సంతపేట లోని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నివాసానికి చేరుకుంటారు. అక్కడ నుంచి ఆర్ అండ్ బి అతిధి గృహానికి చేరుకుని సాయంత్రం 6 గంటలకు తిరుపతి జిల్లా గూడూరు సమీపంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొని మహర్షి మహేష్ యోజీజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. అక్కడి నుంచి రాత్రి 9 గంటలకు తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ కు చేరుకుని హైదరాబాద్ కు వెళతారు.

## మండలంలో పర్యటించిన...
# మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**పెద్దవడుగూరు ఏప్రిల్ 03సూర్య న్యూస్ :** మండలంలోని మేడిమాకుల పల్లి, లక్షుంపల్లి గ్రామాల్లో పర్యటించి, వైఎస్ఆర్సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుసుకున్నారు. వారి కష్టసుఖాలను తెలుసుకుని, పార్టీకి సంబంధించి స్థానిక స్థాయిలో ఎదురవుతున్న సమస్యలను పరిశీలించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎల్లప్పుడూ పార్టీ కార్యకర్తలతోనే ఉంటానని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో పార్టీ అన్ని విధాలుగా నాయకులకు కార్యకర్తలకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేయాలని, పార్టీ విజయానికి ప్రతి నాయకుడు కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని వారు కోరారు.

## కుటుంబ సాధికార సారథులతో సమస్యల పరిష్కారం

**ఆలూరు (రూరల్) ఏప్రిల్0 3 సూర్య న్యూస్:** గ్రామాల్లో 60 మందికి ఇద్దరు కుటుంబ సాధికార సారథుల ను నియమిస్తున్నట్లు ఆలూరు టిడిపి నాయకులు గిరి మల్లేష్ గౌడ్ తెలిపారు.గురువారం స్థానిక ఇబ్రహీం ఫంక్షన్ హాల్ వద్ద ఆయన మాట్లాడుతూ టీడిపి సభ్యత్వం ఉన్న వారిని మాత్రమే కుటుంబ సాధికార సారథులు గా నియమించి వారి ద్వారా సంక్షేమ పథకాలు అమలును టీడీపీ అధిష్టానం పరిశీలిస్తుందన్నారు.



అలాగే గ్రామాల్లో సమస్యలుకూడా వారి ద్వారా తెలుసుకుని పరిష్కరించేందుకు టిడిపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ కృషి చేస్తారన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందన్నారు.గత ప్రభుత్వానికి ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి తేడాను ప్రజలు గమనించాలన్నారు. అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు బివీజి టీం సభ్యులు పాల్గొన్నారు.

# లీగల్‌గా పోరాడుతా

### అప్రూవర్‌గా మారినట్లు దుష్ప్రచారం...ఇది ఖచ్చితంగా రాజకీయ కక్ష్య..మైనింగ్ అధికారులకే స్పష్టత లేదు

### కేసులకు భయపడేది లేదు..వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నేటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి

**నెల్లూరు ఏప్రిల్ 03 సూర్య న్యూస్** ఒక ఎలక్ట్రానిక్ ఛానెల్లో తాను అప్రూవర్‌గా మారినట్లు దుష్ప్రచారం చేయడం పై వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేర్నేటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి ధ్వజమెత్తారు. వైఎస్ఆర్సీపీ జిల్లా ప్రధాన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మాజీ మంత్రి, జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అక్రమ మైనింగ్ కేసులో తనను ఏ1గా చేర్చి అప్రూవర్‌గా మారి ప్రభుత్వానికా అధికారులకా.ఎవరికి అన్నట్లు అర్థం వచ్చేలా ఆ ఛానెల్‌లో ప్రచారం చేయడం తగదన్నారు. పోలీసులు విచారణ పూర్తి కాలేదని సంబంధిత అధికారులు కోర్టుకు సమాచారం ఇస్తున్న నేపథ్యంలో ఇలా తన మీద బురద జల్లితే ఆ ఛానెల్ రేటింగ్ పెంచుకోవడానికో ఆ ఛానెల్‌ని ముందుకు తీసుకెళ్ళడానికో ఈ విధమైన ప్రచారం చేస్తున్నారని తనకు అనిపిస్తుందన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి జగనన్నను నమ్మిన సైనికుడిగా కొనసాగుతున్న తనపై ఏదో కేసు పెట్టినంత మాత్రాన అప్రూవర్‌గా మారుతానని అనుకోవడం వారి వెర్రితనమన్నారు. పొదలకూరు మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన అక్రమ మైనింగ్‌లో ఫిబ్రవరి 12,14వ తేదీల్లోవాకాటి శివారెడ్డి, వాకాటి శ్రీనివాసులురెడ్డిపై ఛార్జ్‌షీట్లు పెట్టి ఫిబ్రవరి 16వ తేదిన తనను నిందితుడిగా చేర్చారన్నారు. దీనిపై సంబంధిత అధికారులు, డీఎస్పీలకు తాను ఇచ్చిన సమాచారంలో ఎవరిపేరునైనా చెప్పి తాను అప్రూవర్‌గా మారినట్లు వారి దగ్గర ఏదైనా సాక్ష్యాలు ఉంటే బయట పెట్టాలన్నారు. ఫిబ్రవరి 16వ తేది తనను నిందితుడిగా చేరిస్తే 19వ తేదిన హైకోర్టును ఆశ్రయించానన్నారు. 24వ తేదిన హైకోర్టు ముందస్తు బెయిల్ ఇస్తూ పోలీసులకు సహకరించాలని కోర్టు సూచించిందన్నారు. అప్పటి నుంచి తనను ఏ అధికారి పిలవడం కానీ, విచారించడం కానీ



జరగలేదన్నారు. అలాంటప్పుడు అప్రూవర్‌గా మారారంటా... అదంటా.... ఇదంటా... అంటూ తనపై అబాండాలు వేయడం కుట్రతో కూడిన ఛానెళ్ళ నిర్వాకమేనని ధ్వజమెత్తారు. అప్పటి మైనింగ్ డీడీ శ్రీనివాస్ కుమార్ ప్రస్తుత డీడీ బాలాజీనాయక్‌లకే స్పష్టత లేదన్నారు. పొంతన లేని నోటీసులతో ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. వాకాటి శివారెడ్డి, వాకాటి శ్రీనివాసులుకి మైనింగ్ డీడీ షోకాజ్ నోటీసులు ఇచ్చి రూ.7.56 కోట్లు ఫెనాల్టీ వేసిన విషయాన్ని గుర్తు చేశారు. తర్వాత ప్రస్తుత మైనింగ్ డీడీ బాలాజీనాయక్ తన పేరును కూడా చేర్చి పోలీసులకు పిర్యాదు చేయడం ఇందుకు నిదర్శనమన్నారు. విద్యాకిరణ్, ఎమ్మెల్యే సోమిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కేసులు బనాయించారని అన్నారు. అసలు ఓనరేలేని మైన్స్‌కు అక్రమాలు జరిగాయని కేసు పెట్టడం దారుణమన్నారు. ఓనర్ లేనప్పుడు ఆ భూమి ప్రభుత్వానిదని ప్రభుత్వ భూమిలోని ఖనిజ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మైనింగ్ అధికారులదేనన్నారు. అయితే అధికారులు స్పష్టత లేకుండా వెంట వెంటనే ఫిర్యాదులు మార్చి మార్చి చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. మాజీ మంత్రి కాకాణి నియోజకవర్గంలో ఆయన అధికారంలో ఉన్నప్పుడు తామేదో చేశామని బురదజల్లే ప్రయత్నం తప్ప ఇందులో వాస్తవ అవాస్తవాలు ప్రజలందరికి తెలుసన్నారు. అప్రూవర్‌గా మారితే ఏ 1గా తనను ఎందుకు చేరుస్తారని ప్రశ్నించారు. అసత్య ప్రచారాలు మాని మీడియా వారికి సందేహాలు ఉంటే తనను నేరుగా సంప్రదించాలని అన్నారు. వాస్తవాలు తెలుసుకుని వార్తలు ప్రచురించాలని సూచించారు. రాజకీయ పరంగా ఎవరు ఎటుపోతే మనకేమిలే అనుకునే మనస్తత్వం తనది కాదని, విలువలతో కూడిన కుటుంబంలో నుంచి వచ్చానన్నారు. రాజకీయాలు చేసి డబ్బులు సంపాదించాల్సిన అవసరం, ఉద్దేశ్యం తనది కాదన్నారు. ఇటీవల కొందరు రాజకీయ నాయకులు రాజకీయాలు మానేసి వ్యవసాయం చేసుకుంటామని చెప్పుకొస్తున్నారని అన్నారు. కానీ స్వతహాగా తమది వ్యవసాయ కుటుంబమని 250 ఎకరాల్లో ఆర్గానిక్ వ్యవసాయం చేసే క్రమంలో 8 నెలలుగా రాజకీయాలకు దూరంగా ఉన్నానని తెలిపారు. కచ్చితంగా ఈ కేసులో ఏ1గా పెట్టడం రాజకీయమేనని ఊరికే పార్టీలు మారే తత్వం తనది కాదన్నారు. అధికార పార్టీ చేసే కుట్రపూరితమైన రాజకీయాలకు లీగల్‌గానే పోరాడుతామని విలేకరుల అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

సూర్య



### మహిళను గ్యాంగ్ రేప్ చేసిన దుర్మార్గు లను ప్రభుత్వం తక్షణమే

# చట్టపరంగా ఉరి తీయాలి

**మహిళల మానప్రాణాలకు రక్షణ కల్పించాలి**

**బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండ కౌశిక్ డిమాండ్**

**చర్ల మార్చి 03 సూర్య న్యూస్:** మండల పరిధిలోని లక్ష్మీ కాలనీ గ్రామంలో గురువారం రాష్ట్ర పిలుపులో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ చర్ల



మండల అధ్యక్షుడు కొండా కౌశిక్ పాల్గొని మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ పేట గ్రామంలో ఓ మహిళ భగవంతు దర్శనానికై శనివారం గుడికి వెళ్లి వస్తున్న క్రమంలో గంజాయి మత్తులో మునిగి తేలాడుతూ ఎనిమిది మంది యువకులు దుర్మార్గులు ఆ మహిళను అతి కిరాతకంగా గ్యాంగ్ రేప్ చేశారని ఆయన మండిపడ్డారు. మద్యం తాగుతూ లైంగిక దాడికి పాల్పడ్డ దుర్మార్గులు అంతటితో ఆగకుండా గంజాయి మత్తు లో మునిగి తేలుతూ తెల్లవారుజామున నాలుగు గంటల వరకు ఒకరి తర్వాత మరొకరు లైంగిక దాడికి పాల్పడ్డారని ఈ దుర్ఘటనను బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఈ దేశంలో మహిళా చట్టాలు ఉన్నప్పటికీ కూడా ఇట్టి విషయమై ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల మానప్రాణాలకు రక్షణ కల్పించలేని పరిస్థితుల్లో ఉండడం సిగ్గుచేటని బహుజన సమాజ్ పార్టీ భావిస్తున్నది అన్నారు. ఒక మహిళ గ్యాంగ్ రేపు కు గురై వారం రోజులు కావాస్తున్నపటికి ఆ గ్యాంగ్ రేప్ చేసిన ఎనిమిది మంది దుండగులను ఎందుకు ఇంతవరకు ఉరి తీయలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం సిగ్గుపడాలన్నారు. తక్షణమే గ్యాంగ్ రేప్ చేసిన ఎనిమిది మంది దుర్మార్గులను చట్టపరంగా ఉరితీయాలని బహుజన సమాజ్ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం అన్నారు. లేనియెడల మహిళల మాన ప్రానాల రక్షణకై వారి చట్టాలను కాపాడుకునేదానికై బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ చర్ల సెక్టార్ అధ్యక్షులు తోట మల్ల స్వామి, జూపల్లి ఇమ్మానియేల్, చింతల మౌనిక, తోటమల్ల రమణ, భోగాల చిన్నారి, జూపల్లి అన్నపూర్ణ, తోట మల్ల సుభద్ర, కట్టం రమణ, తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి క్రీడల్లో మోడల్ విద్యార్థులకు

# బంగారు పతకాలు


**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 03 సూర్య న్యూస్:** నాగపూర్ లో గత నెల 22 నుంచి 26 జరిగిన అండర్ - 13 సబ్ జూనియర్ వుడ్ బాల్ క్రీడల్లో ఆలూరు మోడల్ స్కూల్




విద్యార్థులు బంగారు, కాంస్య పతకాలు సాధించారు. గురువారం స్థానిక మోడల్ స్కూల్ లో జాతీయస్థాయి క్రీడా పోటీల్లో బంగారు పతకాలు సాధించిన అస్లాం భాష, యువరాజులను కాంస్య పతకాలు సాధించిన క్రాంతి కిరణ్, రుత్విక్, విశ్వతేజలను, శిక్షణ ఇచ్చిన పిడి ఈరన్న ను ప్రిన్సిపాల్ రాఘవరావు, స్కూల్ కమిటీ చైర్మెన్ విశ్వేశ్వరయ్య స్వామి, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని విజయం సాధించి పాఠశాల కు పేరు తీసుకురావడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేష్, ఉపాధ్యాయులు సద్గురుడు, బాలకృష్ణ, మంజుల, మల్లమ్మ, ఎస్ ఎం సి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నందవరం నూతన ఎస్ఐగా కేశవ్ బాధ్యతలు


**నందవరం ఏప్రిల్ 03 సూర్య న్యూస్ :** నందవరం మండల నూతన ఎస్ఐగా కేశవ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎస్ఐ పనిచేసిన శ్రీనివాసులు బదిలీ



కావడంతో ఆయన స్థానంలో కేశవ్ నియమితులయ్యారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఈ ఆయన విలేకరులతో మాట్లాడుతూ. ప్రజలు శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని, ప్రజలు ఎక్కడైనా చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అసాంఘిక కార్యక్రమా లు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శు భాకాంక్షలు తెలిపారు.

# న్యాయ అవగాహన సదస్సు

**బిక్కవోలు ఏప్రిల్ 03సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో గ్రామ




ప్రజలకు న్యాయం అవగాహనసదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అనపర్తి సివిల్ జూనియర్ జడ్జి మజ్జి వంశీకృష్ణ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు న్యాయ సలహా దారుడిగా అడ్వకేట్ డోకు బుర్ర రాజుని నియమిస్తున్నట్టు ఆయన ప్రకటించారు ప్రజలు న్యాయ సలహాలు కోసం అతని సంప్రదించవచ్చని దానికి ఏ విధమైన రుసుమ చెల్లించవలసిన అవసరం లేదని ఆయన అన్నారు అనంతరం బలబద్రపురం కూటమి నాయకులు జడ్జిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు లారీ అసోసియేషన్ అధ్యక్షులు సుబ్బారెడ్డి చిన్నం వీర రాఘవరెడ్డి సర్పంచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సమాజాన్ని నమ్మించి దగా చేసిన చంద్రబాబు

### చంద్రబాబు చేసిన నమ్మకద్రోహం చరిత్రలో నిలిచిపోతుంది

### టీడీపీకి చిత్తశుద్ధి ఉంటే జేపీసీ వరకు బిల్లు వెళ్ళేదా..మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ అబ్దుల్ హాఫీస్ ఖాన్ ధ్వజం

**కర్నూలు ఏప్రిల్ 03సూర్య న్యూస్ :** వక్ఫ్ సవరణ బిల్లు విషయంలో చంద్రబాబు చేసిన మోసం చరిత్రలో నిలిచిపోతుందని మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ అబ్దుల్ హాఫీస్ ఖాన్ మండిపడ్డారు. కర్నూలు క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లు విషయంలో ముస్లింల పట్ల తెలుగుదేశం నమ్మకద్రోహంకు పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లిం మైనార్టీల విషయంలో చంద్రబాబుకు ఉన్న వ్యతిరేక వైఖరి ఈ బిల్లు విషయంలో మరోసారి బయపడిందని ధ్వజమెత్తారు. ఇంకా ఆయనేమన్నారంటే..వక్ఫ్ సవరణ బిల్లు విషయంలో ముస్లింల హక్కులను కాపాడటంపై చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధి వెల్లడయ్యింది. దేశం మొత్తం ముస్లిం సమాజానికి ఆయన నిజస్వరూపం తెలిసిపోయింది. 9 లక్షల ఎకరాల భూమిపై వక్ఫ్ బోర్డ్ తన హక్కులను కోల్పోయే పరిస్థితికి కారణమయ్యే ఈ బిల్లును చంద్రబాబు ఎందుకు వ్యతిరేకించలేదు? ఇంత కుట్ర జరుగుతుంటే నలబై ఏళ్ళ అనుభవం ఉన్న చంద్రబాబు ఎందుకు ప్రశ్నించడం లేదు? కేంద్రం మొత్తం నితీష్, చంద్రబాబుల మద్దతుపైనే ఆధారపడి ఉంది. కీలకమైన సంఖ్యాబలం ఉన్న చంద్రబాబు ప్రారంభంలోనే ఈ బిల్లును అడ్డుకుని ఉంటే, జేపీసీ దాకా బిల్లు వెళ్ళేదా? ఒకవైపు రాష్ట్రంలో ముస్లింలకు మాయమాటలతో వక్ఫ్ సవరణలో వారికి ఎటువంటి అన్యాయం జరగదంటూ మోసపు హామీలు ఇచ్చారు. మరోవైపు కేంద్రంలో బిల్లుకు మద్దతు పలికి, ఆమోదంకు మార్గం సుగమం చేశారు. ఇదే క్రమంలో జాతీయ మీడియాలో వక్ఫ్ బిల్లును చంద్రబాబు అడ్డుకుంటున్నాడంటూ మరో అబద్ధపు ప్రచారం ఘనంగా చేయించుకున్నారు. రెండు నాలుకల దోరణితో ముస్లింలను మాయ చేయాలని చంద్రబాబు అనుకున్నారు. గోద్రా అలర్ల తరువాత నేను మారిన మనిషిని, మైనార్టీల పట్ల అనుకూలంగా ఉంటాను, నాకు అవకాశం ఇవ్వాలని మభ్యపెట్టారు. రాష్ట్రంలో అన్నిచోట్లా ముస్లిం సమాజం ఈ మాటలు నమ్మి చంద్రబాబుకు ఓట్లు వేశారు. కనీసం రాజ్యసభలో అయినా చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే ఈ బిల్లును అడ్డుకోవాలి. వైయస్ఆర్సీపీ ఈ బిల్లును ప్రజాస్వామ్య



విధానాల్లో అడ్డుకుంటుంది. ఎన్ని ఇబ్బందులు ఉన్నా వైయస్ జగన్ మైనార్టీలకు జరుగుతున్న అన్యాయంను తిప్పికొట్టాలనే నిర్ణయానికే కట్టుబడి ఉన్నారు.

**-వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదించడం దారుణం :** బీజేపీ ఏనాడూ ముస్లింలకు అనుకూలంగా వ్యవహరించలేదు. ఎన్డీఏ పాలనలో ముస్లిం మైనార్టీలను రాజకీయంగా ప్రోత్సహించలేదు. సంఖ్యాబలం ఉందని జాయింట్ పార్లమెంటరీ కమిటీలోనూ అన్ని అభ్యంతరాలను పక్కకుపెట్టి వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదించారు. ఆల్ఇండియా ముస్లీం పర్సనల్ బోర్డ్, జమాతే ఉలేమా, జమాతే ఇస్లామిక్ హింద్, సునతుల్ జమాత్ వంటి సంస్థలు కూడా ఈ బిల్లును వ్యతికించాయి. దీనివల్ల మైనార్టీలు నష్టపోతారని ముక్తకంఠంతో చెప్పాయి. అయినా కూడా కేంద్రప్రభుత్వం ఈ అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోలేదు. వక్ఫ్ బోర్డ్లో కొత్తగా మహిళలకు అవకాశం ఇవ్వడం లేదు, గతంలోనే ఇద్దరు మహిళలకు బోర్డ్లో స్థానం ఉంది. కేంద్రమంత్రి రిజీజు మాట్లాడుతూ ఆర్మీ, రైల్వేల తరువాతే ఎక్కువ భూమి వక్ఫ్ బోర్డ్ చేతుల్లోనే ఉందని మాట్లాడారు. ఇప్పుడు ఆ వక్ఫ్ బోర్డ్ భూములను కాజేసేందుకు కుట్ర చేస్తున్నారు. దీనికి ఉమ్మీద్ అని పేరు పెట్టారు. వక్ఫ్ బై యూజర్ అంటే అయిదారు వందల సంవత్సరాల కిందట మసీద్, దర్గా, కబ్రస్తాన్ నిర్మించి ఉంటే, దానికి ఇప్పుడు డాక్యుమెంట్లు చూపించాలని అడుగుతున్నారు. లేకపోతే వాటిని మూసేస్తామని చెబుతున్నారు. దానిని తొలగించవద్దని కోరినా పట్టించుకోలేదు. వక్ఫ్ భూములపై అధికారం కలెక్టర్లకు ఇస్తామనడం మంచిది కాదు. ప్రభుత్వంలో పనిచేసే అధికారి ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే, ఆ ప్రభుత్వం చెప్పినట్లు నిర్ణయం తీసుకుంటారు. దీనివల్ల న్యాయం జరగదు. దీనినే చంద్రబాబు చాలా తెలివిగా కలెక్టర్ కు అధికారం వద్దు, ఆయన కంటే పై స్థాయిలో ఉన్న వారికి నిర్ణయాధికారం ఇవ్వాలని ప్రతిపాదించారు. ఆ పై స్థాయి అధికారి మాత్రం ప్రభుత్వం మాట వినకుండా తన సొంత నిర్ణయం తీసుకుంటారా? అన్నింటిపైనా అధికారులకే అప్పగిస్తే ఇక న్యాయస్థానాలు ఎందుకు?


**వక్ఫ్ భూములపై హక్కులు ఉండవు:-** వక్ఫ్ ఆస్తులను ఆరు నెలల లోపు సెంట్రల్ డేటా బేస్లో ఎక్కించకపోతే ఆ ఆస్థిపై హక్కు కోల్పోతారని చెబుతున్నారు. వందల సంవత్సరాల నుంచి అన్ని మతాల వారు కలిసిమెలిసి జీవిస్తున్నారు. వక్ఫ్ బోర్డ్ లోమాత్రం ఇతర మతస్థులను పెట్టి, నామినేటెడ్గా పదవులను కేటాయించాలని చూస్తున్నారు. దీనివల్ల ముస్లీంలకు న్యాయం జరుగుతుందా? అన్ని సంస్థలకు ప్రత్యేకంగా ట్రిబ్యునల్స్ ఉన్నాయి. వక్ఫ్ ట్రిబ్యునల్ను బలహీనపరిచేందుకే ఈ చట్ట సవరణ తీసుకువచ్చారు. వక్ఫ్ ఆస్తి అంటే అల్లాపై విశ్వాసంతో ఎవరైనా సరే భగవంతుడికి కొంత మేర ఆస్తి సమర్పిస్తారు. కానీ తాజా సవరణతో ముస్లీంగా కనీసం అయిదేళ్ళు ఉన్న వారే ఇలా దానం చేయడానికి అర్హులనే నిబంధన దారుణం. దేశంలోని అన్ని దర్గాలకు మతాలతో సంబంధం లేకుండా భక్తులు వెడుతుంటారు. వారి అనుకూలతను బట్టి ఆస్తులను భగవంతుడికి సమర్పిస్తుంటారు. దీనిని కూడా మత కోణంలో చూడటం దుర్మార్గం...

### వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును

# వెనక్కి తీసుకోవాలి

**నల్ల బ్యాడ్జీలు ధరించి కాంగ్రెస్ శ్రేణుల నిరసన**

**రామాపురం ఏప్రిల్ 03 సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిసిసి అధ్యక్షుడు గాజుల భాస్కర్ ఆధ్వర్యంలో



కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు నాయబ్ సయ్యద్ అలీ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బాబా సర్దార్ లు పార్టీ శ్రేణులతో కలిసి గురువారం డిసిసి కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఒక గంట శాంతి యుత నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, ప్రజల్లో ఆందోళనలు రేకెత్తిస్తున్నాయని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు వల్ల ముస్లిం సమాజానికి, మస్జీద్, మదరస, ఖభరస్తాన్ లకు, ముస్లిం సమాజం యొక్క మతపరమైన స్వేచ్ఛకు నష్టం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ప్రవేశ పెట్టి చేసిందని చెప్పారు, ఈ బిల్లు వల్ల ముస్లిం సామాజిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని ఈ బిల్లును వెనక్కి తీసుకోకపోతే కాంగ్రెస్ పార్టీ తరుపున న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అలీ, చిన్నమండెం మండల అధ్యక్షుడు షబ్బీర్ ఖాన్, మాజీ పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్, ఇమ్రాన్, రియాజ్, అమీర్, జాబీర్, షేక్ అమీర్, కరీముల్లా, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

### వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు

# ఆమోదంపై చర్చ

**నంద్యాల టౌన్ ఏప్రిల్ 03 సూర్య న్యూస్** దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన వక్ఫ్ బిల్లు సవరణ లోక్ సభలో ఆమోదం పొందడంతో ఇప్పుడు ఆతరువాత ఏమిటి..? అనే పరిస్థితి నెలకొంది. ఈనేపథ్యంలో ఏపీ రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి రాష్ట్ర మైనారిటీ



సంక్షేమ శాఖ, న్యాయ శాఖ మంత్రితో సుదీర్ఘం గా చర్చించారు. గురు వారం విజయవాడలోని సెక్రటేరియట్ లో ముస్లీం హక్కుల పోరాట సమితి నేత ఫరూక్ షిబ్లిగ్, మంత్రి ఓ ఎస్ డి ఖాజా హుసేన్, ఇతర మైనారిటీ నేతలతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది, ఏపీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ తులసి రెడ్డి వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం.. అనంతర పరిణామాల పై చరించిన అనంతరం.. పలు సూచనలు చేశారు. వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పై ముస్లీం ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బిల్లులో ఇంకొన్ని సవరణలు, మార్పులు చేసే అవకాశం ఉందని తులసి రెడ్డి చెప్పారు. బిల్లు చట్టంగా మారి ఆమోదం పొంది.. అమలులోకి రావాలంటే రాజ్యసభలోనూ చర్చించి, ఆ తరువాత ఆమోదం పొందాల్సి ఉంటుందని తాతిరెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు. వక్ఫ్ బిల్లు సవరణ సమయంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఇచ్చిన సూచనలు రాజ్యసభలో చర్చకు వచ్చే అవకాశం ఉందని ఆయన చెప్పారు. తులసి రెడ్డి చేసిన పలు సూచనలు ఎంతో బాగున్నాయని మంత్రి ఫరూక్ అభినందించారు. వక్ఫ్ బోర్డ్ బిల్లును ఫైనల్గా ఆమోదం పొందటానికి ముందు సీఎం చంద్ర బాబు నాయుడు, మంత్రి లోకేశ్ తో చర్చించి కేంద్రం దృష్టికి తీసుకువెళ్ళి నూతన వక్ఫ్ బోర్డు బిల్లుకు ముస్లీం మైనారిటీలకు మంచి జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి ఫారుక్ చెప్పారు.

# ఇఫ్కో సెజ్ అభివృద్ధిపై మరోసారి ఎంపీ వేమిరెడ్డి భేటీ

**ఇఫ్కో సీఈవో ఉదయ్ శంకర్ అవస్థిని కలిసిన ఎంపీ వేమిరెడ్డి**

**ఇఫ్కో కిసాన్ సెజ్లో పరిశ్రమల స్థాపనపై చర్చ...ఇఫ్కో పరిధిలో పరిశ్రమలు తీసుకువచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసిన సీఈవో**

**అలాగే ఎంపీగా మీ పరిధిలో కంపెనీలు తెచ్చేందుకు చొరవ చూపాలని ఎంపీకి సూచన..అందుకు తప్పకుండా తమ మద్దతు ఉంటుందని వెల్లడి**

**నెల్లూరు/ కోవూరు ఏప్రిల్0 3 సూర్య న్యూస్ :** జిల్లా సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డిఇఫ్కో కిసాన్ సెజ్ అభివృద్ధిపై మరోసారి ఇఫ్కో సీఈవో డా. ఉదయ్ శంకర్ అవస్థితో భేటీ అయ్యారు. ఈ మేరకు గురువారం ఢిల్లీలోని ఆయన కార్యాలయానికి వెళ్లిన ఎంపీ వేమిరెడ్డిని ఉదయ్ శంకర్ అవస్థి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయనతో వివిధ అంశాలపై కూలంకషంగా చర్చించారు. కొడవలూరు మండల పరిధిలో ఉన్న ఇఫ్కో కిసాన్ సెజ్లో పరిశ్రమలు స్థాపించాలని ఇటీవల ఎంపీ వేమిరెడ్డి ఇఫ్కో సీఈవో, ఛైర్మన్ను కలిసి విజ్ఞప్తి చేసిన విషయం విధితమే. అనంతరం మరోమారు సంస్థ సీఈవో డా. ఉదయ్ శంకర్ అవస్థితో గురువారం ప్రత్యేకంగా భేటీ అయి వివిధ అంశాలపై చర్చించారు. 2770 ఎకరాల భూమి అందుబాటులో ఉందని, పరిశ్రమలు వస్తే జిల్లా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందుతాయని ఆయన వివరించారు. ఈ



విషయంపై సానుకూలంగా స్పందించిన ఉదయ్ శంకర్ అవస్థి తమ పరిధిలో పరిశ్రమలు వచ్చేలా కృషి చేస్తామని ఎంపీ వేమిరెడ్డికి హామీ ఇచ్చారు. ఇఫ్కో కిసాన్ సెజ్లో పరిశ్రమలు ఏర్పాటుకు తమ మద్దతు ఉంటుందని వెల్లడించారు. ఈ సందర్భంగా డా. ఉదయ్ శంకర్ అవస్థి ఎంపీ వేమిరెడ్డికి కీలక సూచన చేశారు. ఎంపీగా మీ పరిధిలో పారిశ్రామికవేత్తలను కిసాన్ సెజ్లో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని కోరారు. పారిశ్రామిక వేత్తలతో మాట్లాడి, సెజ్లో కంపెనీలు ఏర్పాటు చేసేలా ఆహ్వానించాలని సూచించారు. ఎంపీ చొరవతో ఎవరైనా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు కంపెనీల ఏర్పాటుకు ముందుకు వస్తే.. తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని వెల్లడించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఓర్వకల్లు విమానాశ్రయం లో ప్రయాణికుల
# అవసరాల మేరకు ఏర్పాట్లు చేయండి

**: జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య**

**కర్నూలు మార్చి 03 సూర్య న్యూస్ :** జిల్లా ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జాయింట్ కలెక్టర్ బి.నవ్య సంబంధిత అధికారులను




ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాలులో ఏరోడ్రోమ్ కమిటీ, ఎయిర్ ఫీల్డ్ ఎన్విరాన్మెంట్ కమిటీ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఏర్పోర్ట్ డైరెక్టర్ విధ్యా సాగర్ ను ఆదేశించారు. ఎయిర్పోర్ట్ ఆవరణంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అందులో పండ్లను ఇచ్చే చెట్లు లేకుండా చూడాలని కోరారు. జిల్లా అధికారులు అందరూ ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ కు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని జాయింట్ కలెక్టర్ కోరారు. ఎయిర్పోర్టులోని చెత్త ను గతంలో లాగా డంప్ యార్డు ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఓర్వకల్లు ఎంపీడీవో కు సూచించారు. ఈ సందర్భంగా ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ 2024 సంవత్సరం లో ఏర్పోర్ట్ నందు యాంటీ హైజాక్ మరియు బాంబు బెదిరింపు కు చెందిన మాక్ డ్రిల్ నిర్వహించుకున్నామని జాయింట్ కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సమావేశానికి ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, డి ఎం అండ్ హెచ్ ఓ శాంతి కల, కర్నూలు డి ఎస్ పి బాబు ప్రసాద్, ఐబి డి ఎస్ పి మధు ,ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి, డిడి మైన్స్ రవిచంద్ర, ఎలక్ట్రికల్ డి ఈ శేషాద్రి, ఎంపీడీవో శ్రీనివాసులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే
# స్నాతకోత్సవ వేడుకలు

**గుంతకల్లు ఏప్రిల్ 03 సూర్య న్యూస్ :** స్థానిక పి.ఎన్టి కాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాల గుంతకల్లు నందు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సుబ్బారెడ్డి




ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ప్రీ ప్రైమరీ నుండి 1 వ తరగతికి 5వ తరగతి నుండి 6వ తరగతికి వెళ్లబోయే విద్యార్థులకు అర్హత పత్రాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ రావు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పిల్లలలో విద్యా ప్రమాణాలు మెరుగ్గా ఉన్నాయని అవి పై తరగతులకు తోడ్పడతాయన్నారు. యూనివర్సిటీ స్థాయిలలో జరిగే స్నాతకోత్సవాన్ని ప్రాథమిక స్థాయిలో జరిపించడం బాగుందన్నారు. విద్యార్థుల అభివృద్ధికి కారకులైన, ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమానికి జోనల్ ఇంచార్జ్ సబితా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పిల్లలలో ఊహ శక్తి, సృజనాత్మకతను వెలికి తీసి స్వీయ క్రమశిక్షణ పాటించేటట్టు చూడాలన్నారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంకా విద్యార్థుల యొక్క వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ నాగభూషణం, పాఠశాల ప్రిన్సిపాల్ పురుషోత్తం, సి ఇంచార్జ్ ఖాదర్, ప్రైమరీ ఇంచార్జ్ హేమావతి, సౌందర్య, ప్రీ ప్రైమరీ అంజుమ్ మరియు ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బ్యాంక్ ఆఫ్ బరోడాఖాతాదారులు పాలిట శాపం..!

**పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పాలిట శాపంగా మారుతున్న బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది..?**


**తూర్పుగోదావరి /దేవీపట్నం ఏప్రిల్ 03 సూర్య న్యూస్:-** మండల పరిధిలోని ఇందుకూరుపేట గ్రామంలో ఉన్న బ్యాంక్ ఆఫ్ బరోడా ఖాతాదారులు మరియు పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల


పాలిట శాపంగా మారుతుంది డబ్బులు కోసం వచ్చిన ఖాతాదారులుకు ఇక్కడ చేదు అనుభవం ఎదురు అవుతుంది డబ్బులు తీసుకోవడానికి వచ్చిన వృద్ధులు, చంటి బిడ్డల తల్లులు తీవ్ర అసౌకర్యానికి గురవుచున్నారు ఉదయం వస్తే సాయంత్రం వరకువేచి చుస్తే కానీ డబ్బులు ఇచ్చే పరిస్థితి ఈ బ్యాంకు లో కనిపించడం లేదు బంగారం పై అప్పు కి వచ్చిన మహిళలు కు రెండు రోజులు అవుతే గాని డబ్బులు చేతికి రావడం లేదు ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఉదయం వచ్చిన ఖాతాదారులకు సాయంత్రం వరకు ఉంచి డబ్బులు ఇవ్వడం తో బ్యాంకు సిబ్బంది మేనేజర్ పై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు ఖాతాదారులకు ఇబ్బంది లేకుండా చూడటంలో మేనేజర్ విఫలం అవుతున్నారని వాపోతున్నారు ఖాతాదారులు పడుతున్న ఇబ్బందుల కోసం సిబ్బందిని సంప్రదించగా తమ యొక్క బ్రాంచి విశాఖపట్టణం పరిధిలో ఉండటం వలన డబ్బులు ఖాతాదారులకు త్వరగా ఇవ్వలేకపోతున్నామని సమాధానం చెప్పడం జరిగినది హాస్పిటల్లో చికిత్స నిమిత్తం తమ వారి కోసం ఇక్కడ డబ్బులకు వచ్చినా లేవని సమాధానం చెబుతున్నారని ఖాతాదాలకు, వ్యాపారస్తులకు ఇబ్బంది లేకుండా బ్యాంకు పని వేళల్లో తప్పకుండా డబ్బులు ఉండేవిధంగా ఏర్పాటు చేయాలని బ్యాంక్ ఆఫ్ బరోడా ఖాతాదారులు డిమాండ్ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లని శేఖర్, దేవీపట్నం మండలం బిజెపి అధ్యక్షులు కారం రామన్న దొర, ఆదివాసి నాయకులు వెలగడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వక్స్ బోర్డ్ బిల్లును ఉపసంహారించుకోవలి అని వినతి

**హిందూపురం ఏప్రిల్0 3సూర్య న్యూస్** నిన్నటి రోజు భారత పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ చట్టం బిల్లు 25 కోట్ల మంది ముస్లిం మైనారిటీల యొక్క



భద్రతా,మనోభావాల మరియు వారి ఆస్తులకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నందున ఆ బిల్లును వెంటనే ఉపసంహరించాలని హిందూపురం కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తూ స్థానిక ఇందిరమ్మ విగ్రహం వద్ద నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చెయ్యడమునది,ఈ సందర్భంగా హిందూపురం తహశీల్దారు కి గురువారం వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు సుధాకర్ ,పి సి సి మెంబర్ శ్యాంకిరణ్,హనుమంతరాయప్ప,కలిం,యూత్ కాంగ్రెస్ అంజి ,ఫిరోజ్ , జియా, షఫీ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ...
# 13వ మహాసభ విజయవంతం

**చింతలపూడి ఏప్రిల్0 3 సూర్య న్యూస్:** దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత పేద వర్గాలకు తీవ్రమైన నష్టం జరిగిందని, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చింతలపూడి మండలం 13,వ మహాసభ ఎస్కే కాలేషా, జంగా రామచంద్ర రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి అక్కినేని వనజ మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత పేద వర్గాలకు తీవ్ర నష్టం జరిగిందని రైతాంగం కి వ్యతిరేకంగా నాలుగు నల్ల చట్టాలు కార్మిక వర్గం కి వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని వీటి వలన పని పని గంటల పెంపు కార్మిక హక్కులను హరించడం ప్రశ్నించే తత్వాన్ని కోల్పోవడం జరుగుతుందని, ప్రభుత్వంగా సంస్థలు నాలుగు శాతం వరకు మాత్రమే ఉన్నాయని మిగతాదంతా ప్రైవేట్ పరం అయిందని ప్రైవేట్ రంగంలో ఉద్యోగ భద్రత లేదని, ప్రైవేట్ రంగంలో వివిధ పేర్లతో ఉన్న ఉద్యోగాలను తీసేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం నచ్చని పార్టీలను బ్లాక్ మెయిల్ చేస్తుందని అన్ని రాష్ట్రాలను కేంద్రం కింద ఉంచుకొని రాష్ట్రాలకు రావాల్సిన వాటాను ఇవ్వడంలేదని సమైక్య స్ఫూర్తిగా రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తుందని న్యాయ వస్తా ప్రమాదంలో పడిందని కేంద్ర ప్రభుత్వం న్యాయ వ్యవస్థను ఎన్నికల కమిషన్ను తన చేతిలో పెట్టుకుందని,ఒక సంవత్సర కాలంలో ఆదాని సంపద లక్ష కోట్లకు పెరిగిందని, 80,




కోట్లకు రేషన్ పంపిణీ జరుగుతుందని, దేశంలో వైద్య సౌకర్యాలు లేవని వైద్యం కార్పొరేట్ పరం అయిందని,వైద్యం అమ్ముకోవడానికి పనిచేస్తున్నారని భవిష్యత్తులో వీటిపై పోరాటం చేయాలని, ఈ రోజు ఎంతోమంది ఇంటి స్థలం కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారని అప్పటి ప్రభుత్వం స్థలాలు ఇచ్చారు గాని వారికి ఎక్కడ ఇచ్చారో చూపించలేని పరిస్థితి ఉందని,ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి పోలవరం టు అమరావతి మాత్రమే ఆలోచిస్తున్నారు, తప్ప పేదల గురించి ఆలోచించడం లేదన్నారు పోలవరం ప్రాజెక్టు 41.15 అంటే గగ్గోలు పెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పుడు అదే పాట పాడుతున్నారని 41.15 గా ప్రాజెక్టు నిర్మిస్తే ప్రయోజనం ఉండదని ఉత్తరాంధ్రకు నీటి జలాలు ఇవ్వలేమని కరెంట్ ఉత్పత్తి రాదని కాబట్టి పోలవరాన్ని 45. 72గా నిర్మించాలని చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి ఉమ్మడి ఎన్టీఆర్ జిల్లా ఏలూరు జిల్లాకు కు నిరంధించాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాసభకు ముందుగా సిపిఐ జెండాను సిపిఐ సీనియర్ నాయకులు మామిళ్ళపల్లి వసంతరావు ఆవిష్కరించారు. మహాసభ ప్రారంభ సూచికగా తొర్లపాటి బాబు గత మహాసభ నుంచి ఇప్పటివరకు చనిపోయిన పార్టీ నాయకులకు సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టగా మహాసభ రెండు నిమిషాలు మౌనం పాటించింది. మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య గత మహాసభ నుంచి ఇప్పుడు వరకు పార్టీ చేసిన కార్యకలాపాలను ప్రవేశపెట్టారు ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య జిల్లా కార్యవర్గ సభ్యులు జై రమణ రాజు టీవీఎస్ రాజు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి, కే. బుచ్చిబాబు తదితరులు మాట్లాడారు ప్రజానాట్యమండలి కళాకారులు ఎం. అలెగ్జాండర్, ఎస్. లెనిన్ బాబు విప్లవ గేయాలు ఆలపించారు సిపిఐ నాయకులు బోడ వజ్రం, పి సోమశేఖర్, దొంత కృష్ణ, ఎస్ కే జానీ ఎస్కే మస్తాన్, ముల్లగిరి నాగేశ్వరరావు,ఏఐవైఎఫ్ జిల్లా కో కన్వీనర్ తోర్లపాటి రాజు, ముల్లంగి కిషోర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇది రైతు ప్రభుత్వం

**ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి**

**మిర్యాలగూడ టౌన్ ఏప్రిల్ 03 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణం అవంతి పురం మార్కెట్ కమిటీ యార్డు నందు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో




అవంతిపురం1,2,3 సన్న బియ్యం కొనుగోలు కేంద్రాలు ఐకెపి సెంటర్స్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా నూతనంగా ఐకెపి సెంటర్స్ ప్రారంభించడం జరుగుతుంది. అలాగే రైతులకు గిట్టుబాటు అందించడంతో పాటు 500 రూపాల బోనస్ కూడా అందజేయడం జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అన్నారు. దేశంలోనే మొట్ట మొదటి సారి 2 లక్షల రూపాల రుణమాఫీ చేసి చూపించింది అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారులు,కాంగ్రెస్ నాయకులు,బి ఎల్ ఆర్ బ్రదర్స్,తదితరులు పాల్గొన్నారు.

## బూర్గంపాడులో నేడు
# ఎమ్మెల్యే పర్యటన




**బూర్గంపాడు మార్చి 03 సూర్య న్యూస్ :** భారతరాజ్యాంగాన్ని దేశ సమగ్రతను కాపాడు కునేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం యొక్క పార్టీ పిలుపు మేరకు సారపాక వాసవి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు వస్తున్నారని బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యక ర్త లు ,అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొని. ఈ కార్యక్రమాన్ని విజయమతం చేయాలని ఆయన కోరారు.

# మాజీ సైనికుని కుమారుడు వెంకటాద్రి ఆత్మహత్య


**వాల్మీకిపురం ఏప్రిల్ 03సూర్య న్యూస్ :** వాల్మీకిపురం మండలం మూరేవాండ్లపల్లె పంచాయతి పెద్దవంకపల్లెకు చెందిన రైతు వెంకటాద్రి తన తండ్రి నుంచి సంక్రమించిన మిలిటరీ పట్టా భూమిని రెవిన్యూ అధికారులు ఆన్లైన్ చేయలేదని మనస్థాపం చెంది, చేతి పైన, సూ సైడ్



లెటర్ లో తన చావుకు కారణం రెవిన్యూ అధికారులు గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు అని వారి పేర్లు రాసి గురువారం తెల్లవారుజామున చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## జూన్ 9న పేటలో చత్రపతి శివాజీ మహారాజ్
# విగ్రహం ఆవిష్కరణ


**జగ్గయ్యపేట ఏప్రిల్03 సూర్య న్యూస్ :** పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహా ఆవిష్కరణ జూన్ 9న నిర్వహిస్తున్నట్లు హిందూ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పిన్నం వెంగళరావు తెలిపారు. గురువారం తెనాలి పట్టణం లోని కాటూరి శిల్పకళ పరిశ్రమలో



గుర్రంపై విజయకేతనం కత్తి ఎత్తి చూపిస్తున్న చత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహాన్ని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ కోర్ కమిటీ ప్రతినిధులు పిన్నం వెంగళరావు, పబ్బతి నరేంద్ర, నోముల రఘు సంక భాస్కర్, అల్లి రవిచంద్, జగ్ తాప్ విష్ణువర్ధన్ లు శివాజీ మహారాజ్ విగ్రహాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో రూపొందించాలని కోరారు. విగ్రహ నిర్మాణానికి అడ్వాన్స్ చెల్లించి విగ్రహ నిర్మాణ పనులు మొదలు పెట్టాలని కోరారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న విరుపాక్షి రెడ్డి

**నందవరం ఏప్రిల్ 03 సూర్య న్యూస్** మండల పరిధిలో ని ముగతి గ్రామంలో సుబ్బారెడ్డి కుమారుడు లక్ష్మన్న వివాహ మహోత్సవానికి గురువారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర




బిసి సెల్ సంయుక్త కార్యదర్శి విరుపాక్షి రెడ్డి హాజరయ్యారు. ఈ సంధర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, కొత్త దాంపత్య జీవితం ప్రేమ, ఆనందం, సంతోషాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు. అలాగే నూతన దాంపత్య జీవితం సిరిసంపదలతో సాగేలా దేవుడిని ప్రార్థిస్తూ, వధూవరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# పట్టణంలో పోలీసులు విస్తృతంగా కార్డెన్ అండ్ సెర్చ్

**సైబర్ నేరగాళ్ల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి-డిఎస్పీ రవీందర్ రెడ్డి**

**మణుగూరు ఏప్రిల్ 03 సూర్య న్యూస్:** మున్సిపాలిటీలోని చేపల మార్కెట్, మటన్ మార్కెట్ ఏరియాల్లోని గురువారం ఉదయం పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మణుగూరు సబ్ డివిజనల్ అధికారి డిఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మణుగూరు, అశ్వాపురం, ఏడూళ్ళ బయ్యారం మండలాల సీఐలు సతీష్ కుమార్, అశోక్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్సైలు రాజ్ కుమార్, మేడ ప్రసాద్, ట్రైనీ ఎస్సై మనీషాలు ఇంటింటికి తిరుగుతూ సోదాలు చేసి అనుమానితుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాహనాల ధ్రువ పత్రాలను తనిఖీలు నిర్వహించారు. అనంతరం సత్యభాస్కర స్కూల్ ఆవరణలో డిఎస్పీ గ్రామస్థులతో మాట్లాడుతూ మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించవద్దని సూచించారు. వాహనదారులు సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించించి డ్రైవింగ్ చేయొద్దన్నారు. తప్పనిసరి హెల్మెట్ ధరించాలన్నారు. పాఠశాలలకు, కాలేజీలకు సెలవులు ఉండడంతో యువత


బయటకు వెళ్లి మత్తు పదార్థాలకు, అసాంఘిక కార్యకలాపాలకు అలవాటు పడకుండా, ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలియజేశారు. ఆన్ లైన్ బెట్టింగులు, సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా యువత అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. వేసవికాలంలో ఆరుబయట నిద్రించే వారు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనుమానితులకు ఇండ్లు అద్దెకు ఇవ్వొద్దని, ఎవరైనా ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ప్రాంతాల్లో నిఘా నేత్రాల ఏర్పాటు చేసి నేర విభాగానికి పరిసర ప్రాంతాల వారు సహకరించాలని కోరారు.

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కి
# అభినందన సభ

**విహెచ్‌పిఎస్ జాతీయ కోర్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ గురిజాల రామమోహన్ రెడ్డి**

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 03 సూర్య న్యూస్** స్థానిక పట్టణం లోని మండి బజార్ నందు గల శ్రీ షాపింగ్ కాంప్లెక్స్ నందు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ కి ఆత్మీయ




అభినందన సభ ఏర్పాటు చేశారు. వికలాంగుల పోరాట హక్కుల సమితి జాతీయ కమిటీ సభ్యులు గురజాల రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సభను ఉద్దేశించి సత్య కుమార్ మాట్లాడుతూ, దాదాపు మూడు దశాబ్దాల పోరాట ఫలితంగా మాదిగలకు రిజర్వేషన్ దొరికిందని, ప్రధానంగా మందకృష్ణ మాదిగ కృషి వెలకట్టలేనిదని, వికలాంగుల హక్కులను పోరాడి తీసుకురావడంలో మరియు బుడగ బేడ జంగాలకు ఎస్సీ ఉప కులాలలో చేర్చడంలో కూడా మందకృష్ణ కృషి ఎంతో ఉందని, ప్రొద్దుటూరు వాసిగా సభ ఏర్పాటు చేయడం చాలా ఆనందం కలిగించిందని, మరి ముఖ్యంగా మాదిగ సోదరులను కలవడం వారి మధ్య సభ జరుపుకోవడం ఆనందంగా ఉందనిసభలో అనంతరం వి హెచ్ పి ఎస్ జాతీయ కోరిక వైస్ ప్రెసిడెంట్ గురిజాల రామమోహన్ రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ నాయకులు బేడ, బుడగ సంఘం వారు శాలవతో సత్కరించి వారికి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కమిటీ సభ్యులు గురజాల రామమోహన్ రెడ్డి,సంస్కృతి స్వచ్ఛంద సేవ అధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి,మరియు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి ఎమ్మార్పీఎస్ నాయకులు శివ మరియు ఎంఎస్ఎఫ్ నాయకులు,విద్యార్థి సంఘ నాయకులు కత్తి ఓబులేసు, జగన్,బయన్న,మరియు దళిత సమైక్య ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

**పశువులకు త్రాగడానీటి 83 తొట్టెలు చిన్న గొట్టిగల్లు మండలానికి మంజూరు**

**సబ్సిడీపై రైతులకు వ్యవసాయ పనిముట్లు మంజూరు**

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సంద్ర రెడ్డప్ప పదవి విరమణ**

**ఘనంగా సత్కరించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

**చిన్న గొట్టిగల్లు ఏప్రిల్0 3 సూర్య న్యూస్ :** మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అంతేకాకుండా రంగన్న గారి గడ్డ గ్రామమునందు పశువులకు





త్రాగడానికి నీటి తొట్టెలకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాకుండాతొ గటపల్లె గ్రామంలో నూతనంగా వాటర్ ప్లాంట్ ని ప్రారంభించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తనాన్ని. అంతేకాకుండా బొల్లినేని వారి పల్లికి లంకె పల్లె వారి పల్లె కి ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో 20 లక్షల అరవై ఏడు వేల రూపాయలతో సిసి రోడ్లు నూతనంగా ప్రారంభించి శిలాఫలకాలు ఆవిష్కరించారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ నాయకుడు మోహన్ రెడ్డి బ్రదర్ చిన్నగొట్టిగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రెడ్డప్ప పదవి విరమణ పొందడంతో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తనని ముఖ్య అతిథిగా పాల్గొని సంద్ర రెడ్డప్ప కుటుంబ సభ్యులకు ఘనంగా దుశాల్వతుసత్కరించారు.. అంతేకాకుండా గజరాజుల దాడిలో రైతు పంట పొలాల నష్ట పరిహారం కింద రైతులకు 10 లక్షల 24 రూపాయలు చెక్కులు రైతులకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ జనార్దన్ రాజు ఎంపీడీవో గిడ్డయ్య యుపిఆర్డి సోమశేఖర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి మండల క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్ మదనమోహన్ మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ ఆర్ వి రమణారెడ్డి మోహన్ రెడ్డి నీటి తీరువ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు చోటా మస్తాన్ వెంకటరత్నం కుమారస్వామి రెడ్డి నాగచంగమ నాయుడు కృష్ణమూర్తి అనంత చంద్రశేఖర్ మురళి జనసేన మండల ఇన్చార్జి రూపేష్ఏవో ధనలక్ష్మి ఆర్టికల్స్ అధికారి శివకుమారి ఐసిడిసి సూపర్వైజర్ సుహాసిని ఏపిఎం స్వర్ణలత ప్రభుత్వ అధికారులు మరియు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అగాపే ఆశ్రమంలో అన్నదానం




**యాడికి ఏప్రిల్ 03 సూర్య న్యూస్** మండలంలోని కమలపాడు రోడ్డులో గల రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో సాయివరపు కృష్ణన్న 1వ వర్ధంతి సందర్భంగా భార్య లక్ష్మీదేవి, కుమారుడు సాయివరపు నాగరాజు, కోడలు నాగలక్ష్మి, మనవడు శశిధర్ వీరి కుటుంబము భోజనాలు సిద్ధపరచి అగాపే ఆశ్రమంలో అన్నదానం చేశారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ పౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అడ్డతీగల బొడ్లంక రామాలయం ఆలయం నిర్మాణానికి
# లక్ష రూపాయలు విరాళం

**విశ్వహిందూ ధర్మ పరిరక్షణ భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాస్**

**తూర్పుగోదావరి /గోకవరం ఏప్రిల్ 03సూర్య న్యూస్:** ఏజెన్సీ ప్రాంతమైన అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలం బొడ్లంక గ్రామంలోని రామాలయం ఆలయం



నిర్మాణానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయల విరాళం అందజేశారు. బొడ్లంక గ్రామానికి చెందిన సర్పంచ్ బోను రాఘవ, బీజేపీ నాయకురాలు శ్రీరామ స్వప్నకుమారి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆలయ కమిటీలు సభ్యులు గత రెండు నెల క్రితం కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి రామాలయం ఆలయ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని వారికి కంబాల శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. దీనిలో భాగంగా గోకవరం తంటి కొండ రోడ్డులోని సీఎండి కార్యాలయం వద్ద గురువారం లక్ష రూపాయలు విరాళాన్ని కమిటీ సభ్యులకు కంబాల శ్రీనివాసరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు,బీజేపీ నాయకులు, మామిడి అయ్యప్ప, బీజేపీ గోకవరం మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, బత్తుల నానాజీ, ప్రగడ ప్రభ, పసల గణేష్, గ్రామస్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సారపాక సంత వేలంపాట రసాభాస

**అఖిలపక్షము స్థానికులు ఎన్హెచ్ పై సంత నిర్వహించరాదు అంటూ డిమాండ్**

**శాశ్వత స్థలం చూపిస్తే నే సంత పాట నిర్వహించాలని అఖిలపక్ష నేతల ఆందోళన... రసాభాస నేపద్యంలో వేలంపాట వాయిదా వేసిన కార్యదర్శి**

**బూర్గంపాడు మార్చి0 3 సూర్య న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం నందు జరిగిన గురువారం సంత వేలంపాట వాగివాదాలు ఆందోళనలు విమర్శలతో వాయిదా పడింది. గ్రామంలో కూరగాయలు, పండ్లు ,అన్ని రకాల వస్తువులు ఒకే చోట దొరికే ఆదివారం సంత శాశ్వత పరిష్కారం కోసం గ్రామస్తులు ప్రజాప్రతినిధులు అఖిలపక్ష నేతలు తమ ప్రాంతంలో నిర్వహించే సంత ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన అవసరం అధికారులపై ఉందని నేషనల్ హైవేపై సంత నిర్వహించ కుండా ఇతర ప్రాంతాల్లో పెట్టాలని లేని పక్షంలో శాశ్వ తంగా స్థలం గ్రామపంచాయతీ కొని అక్కడ సొంత నిర్వహిం చాలని లేనిపక్షంలో సొంత వాయిదా వేయాలని అఖిలపక్ష నేతలు కోరడం తీర్మానం చేయడంతో సంత వాయిదా వేస్తున్నట్లుగా సారపాక మేజర్ గ్రామ పంచాయతీ ఈవో మహేష్ తెలిపారు. పదిన్నరకు మొదలైన సంత వేలంపాట మొదలైన నాటి నుండి ముగిసే వరకు కూడా కార్యాలయంలో జరిగిన సంత వేలంపాట వాదోపవాదాలతో కోలాహాలంగా కనిపించింది. రకరకాల వాదనలు ప్రతి పాదనలు వచ్చాయి. కొందరు ప్రజాప్రతితులు మాట్లాడుతూ సంత 30 అడుగుల రోడ్లో నిర్వహిం చాలని కోరారు. మరి కొంతమంది గుడి ప్రాంతంలో సంత నిర్వహణ చాలా ఇబ్బందిగా ఉందని ఏదైనా పేషంటు ఎమర్జెన్సీగా తీసుకువెళ్లాలంటే ఆ సంత టైంలో రహదారి లేక నాన అవస్థలు పడుతూ ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని వాదనలు వినిపించారు. సారపాక గ్రామంలో ప్రభుత్వ స్థలాలు ఎన్నో ఉన్నాయని వాటిలో సంతను ఏర్పాటు చేయాలని పలువురు కోరడం జరిగింది. మరికొందరు భద్రాచలం వెళ్లే ప్రాంతంలో ఎన్హెచ్కి సమీపంలో ఆరు ఎకరాల స్థలం ఉందని ఆ స్థలాన్ని పూర్తిగా మట్టితో నింపి అక్కడ ప్రభుత్వ అవసరాల నిమిత్తం భవనాలు నిర్మించాలని అలాగే పబ్లిక్ టాయిలెట్స్, సంత ,ఆట స్థలం



ఇలా రకరకాల గ్రామ పంచా యతీ అవసరాల నిమిత్తం ఆ స్థలాన్ని వాడుకోవాలని లేని పక్షంలో కబ్జా జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. స్థానికులు పలువురు సంత నిర్వహించాల్సిందేనని అవసరమైతే తాత్కాలికంగా పల్లె ప్రకృతి వనం సమీపంలో మట్టి పోసి సంత నిర్వహణకు అనుకూ లంగా సమకూర్చాలని ప్రతిపాదనలు చేశారు. ఈసారి జరిగిన సంత వేలంలో అంతా అయోమయం చోటుచేసు కుంది కొంతమంది ఈ సంత వేలంపాటికి గిరిజనుల తప్ప గిరిజనేతర్లు ఎవరూ రాకూడ దని ఈ సమీపంలో ఉండకూడదని కొంతసేపు వాదోపవాదాలకు కూడా చేశారు. దాంతోపాటు ఈవో కి లేఖ కూడా అందజేశారు. ఇంకా గొప్ప విషయం ఏమిటంటే ఎవరైతే పాతదారులు నిర్వహించే సంతలో దుకాణదారులు కొంతమంది ఈ వేలంపాటికి రావడం వారు వింతైన డిమాండ్ కూడా చేయడం జరిగింది. బూర్గంపాడు మండలంలో మొరంపల్లి బంజర, రెడ్డిపాలెం బూర్గంపాడు తదితర ప్రాంతాల్లో జరుగుతున్న సంతలో కూడా ఎటువంటి ఏర్పాటు ఉండవు కానీ ఇక్కడ మాత్రం పబ్లిక్ టాయిలెట్స్ కావాలని ఇతర సౌకర్యాలు సమకూర్చాలని కొత్త డిమాండ్ కూడా తెరపైకి వచ్చింది దానిపై వాదోపవాదాలకు కూడా జరిగాయి. సారపాక గ్రామపంచాయతీలో సంత నిర్వహించాలంటే శాశ్వతంగా స్థలం చూపించాల్సిందేనని గతంలో కూడా ఎన్నోసార్లు జరిగిన మూడు నెలలు తాత్కాలికంగా నిర్వహిస్తామని చెప్పి ఆ యొక్క హామీను మరిచారని ఎట్టి పరిస్థితుల్లో ఈసారి శాశ్వతంగా సంతకు స్థలం కేటాయించే వరకు పాట నిర్వహించడానికి లేదంటూ ప్రజాప్రతినిధులు డిమాండ్ చేయడం జరిగింది ఈ నేపథ్యంలో సంత వేలంపాటను వాయిదా వేసినటువంటి పరిస్థితి ఏర్పడింది. గ్రామంలో ఆదివారం జరిగే సంత అందరికీ అవసరమేనని ఈ ప్రాంతంలో ఎక్కువగా కార్మికులు ,స్థానికులు ఉన్నారని వారందరికీ అవసరాల నిమిత్తం వారానికి ఒకసారి సరిపడా వస్తువులు కొనుక్కుంటూ ఉండటం ఆదివారం సంతలో జరుగుతుందని ఈ ఆదివారం సంత కొనసాగించాలని కాకపోతే శాశ్వతంగా పరిష్కారం చూపించి పాట నిర్వహించాలని పలువురు కోరడం జరిగింది. పొరపాటున గ్రామంలో ఎన్హెచ్ ప్రాంతంలో ఆదివారం సంత నిర్వహిస్తే ఏదైనా ప్రమాదం జరిగితే ఆ ప్రమాదం జరిగిన కుటుంబానికి బాధ్యులు ఎవరుగా ఉంటారని ఎవరు భరోసిస్తారని ఎట్టి పరిస్థితుల్లో ఈసారి అటువంటి ప్రమాదాలు జరిగితే కంపల్సరిగా అప్పనిసరిగా గ్రామపంచాయతీ బాధ్యత తీసుకొని ఆ కుటుంబానికి ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ కూడా వినిపిస్తున్నాయి. సంత ప్రాంతంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రమాదాలు నివారణ చేయడానికి నిర్వహించకుండా సరైన ప్రాంతాన్ని ఎంపిక చేసి అంత వేలంపాట నిర్వహించాలని ఈ ప్రాంత వాసులు కోరారు. ఉదయం 10 గంటల నుండి 12:30 గంటల వరకు వాదోపవాదాలు విమర్శలు ఘర్షణలు మధ్య ఆధ్యాయంతో సంత వేలంపాట రసాభసాగా కొనసాగింది.

## నిరాశ్రయుల వసతి గృహాన్ని...
# తనిఖీ చేసిన న్యాయమూర్తి





**కర్నూలు ఏప్రిల్ 03సూర్య న్యూస్ :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి గురువారం రోజు న ఇందిరా గాంధీ నగర్ నందు గల పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను మైంటైన్ చేయడం లేదని గుర్తించి అక్కడి నిర్వాహకురాలి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ ఉండే ప్రతిఒక్కరిని వారికి అందించే భోజన వసతి సదుపాయాలను, వైద్య సదుపాయల గురించి అడుగగా అక్కడ ఉండే వారు జడ్జి కి అక్కడి సౌకర్యాలు బాగా లేవని తెలిపారు. వారికీ వుండే చట్ట పరమైన హక్కుల గురించి వివరించారు. అనంతరం జడ్జి సంబధిత అధికారులతో మాట్లాడి అక్కడి సౌకర్యాలను మెరుగు పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ నిర్వాహకురాలు శకుంతల తదితరులు పాల్గొనారు.

## దీక్షు తందూరి ఫుడ్ కోర్ట్ ప్రారంభించిన శాసనసభ్యులు
# నంద్యాల వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 03 సూర్య న్యూస్ :** స్థానిక గాంధీ రోడ్డు లోని శ్రీశ్రీశ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్ పక్కన గల స్థలంలో దీక్షు తందూరి ఫుడ్ కోర్ట్ ఆధునిక హంగులతో నిర్మించబడ్డ



ఈ ఫుడ్ కోర్ట్ గురువారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శులు సురేష్ నాయుడు, వి.ఎస్. ముక్తియార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీ, కాఫీ, మజ్జిగ,లస్సీ వంటి పదార్థాలు అందుబాటులో వున్న ఈ ఫుడ్ కోర్ట్ ను ప్రొద్దుటూరు పట్టణ ప్రజలు మరియు ఫ్యామిలీలు ఈ వసతిని వినియోగించుకోవాలని సూచించారు. రుచితో పాటు శుభ్రత విషయంలో రాజీ పడవద్దని యాజమాన్యానికి సూచించారు. ఫుడ్ కోర్ట్ యాజమాన్యం జనార్ధన్ రెడ్డి, చలపతి మాట్లాడుతూ తాము ప్రొద్దుటూరు ప్రజల కోసం ఎంతో నాణ్యత కలిగిన ఫుడ్ ను తమ ఫుడ్ కోర్టు ద్వారా అందిస్తున్నామని, ప్రొద్దుటూరు, చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, టిడిపి యువ నాయకులు బచ్చుల వీర ప్రతాప్, ప్రముఖ వ్యాపారులు పట్టు పోగుల పుల్లయ్య, పట్టు పోగుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ,సి ఐ లను మర్యాదపూర్వకంగా కలసిన
# బిజెపి నాయకులు

**హెూళగుంద ఏప్రిల్ 03 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై దిలీప్ కుమార్, మరియు సిఐ రవిశంకర్ రెడ్డిని గజ్జహల్లి గ్రామ బిజెపి నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి వారికి శాలువా



పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాథం కలగకుండా చూడాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జనరల్ సెక్రటరీ సి.రామలింగ, జగ్గప్పాచారి,శేకన్న, శేఖర్,భీమేష్, మరియు గాది లింగ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అంధత్వ నివారణ వారోత్సవాలు

**తాడిపత్రి / పెద్దపప్పూరు ఏప్రిల్ 03 సూర్య న్యూస్ :** ఈ నెల 1 నుండి 7 వరకు జరుగుతున్న అంధత్వ నివారణ అవగాహనావారోత్సవాల సందర్భంగా తాడిపత్రి నియోజక





వర్గం లోని పెద్దపప్పూరు మండలం పరిధి లోని అత్తిరాళ్ళదిన్నె గ్రామం ,పసులూరు కొట్టాల పల్లి గ్రామాల్లో, యాడికి మండల పరిధిలోని వేములపాడు గ్రామం, కమలపాడు గ్రామాల్లో తాడిపత్రి డివిజన్ ప్రభుత్వ నేత్ర వైద్యాధికారి మధుసూదన రాజు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్లకోమా, శుక్లాల నుండి , దృష్టి లోపలనుండి మన కన్నుల దృష్టిని కాపాడటం కోసం ప్రభుత్వ అందిస్తున్న సహాయ సహకారాలు పథకాలను గురించి వివరించారు. కంటి పరీక్షలు చేసి,కంటి ఆపరేషన్ కోసం వృద్ధులను ఎంపిక చేశారు. అనంతపురం లో శారదానగర్ లో ఉచిత కంటి ఆపరేషన్లు ప్రతి నెలా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత కంటి అద్దాలను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో పెద్దపప్పూరు మండలంలో అత్తి రాళ్ళదిన్నే పాఠశాల హెడ్ మాస్టర్ యం. బాలక్రిష్ణ ,పి. కొట్టాల పల్లి హెడ్ మాస్టర్ ఉమ్మడిశోభారాణి మరియు యాడికి మండలంలో కమలపాడు యంపి యూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. ఉషా రాణి , ఉపాధ్యాయులు బీ.రమణా రెడ్డి, శ్రీమతి జే.లక్ష్మీ, జే.శశికళ,పి. ప్రసన్న లక్ష్మీ, ఓ.కృష్ణ వేణి, వేముల పాడుయం పీయూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.గాయత్రి, ఉపాధ్యాయులు కే.వీరబ్రహ్మం, బి.గోవర్ధనగిరి, సి.మల్లిఖార్జున, సి.భాస్కర్, ఆర్.రామాంజనేయ రెడ్డి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు సహకరిస్తేనే రీ సర్వే విజయవంతం కలెక్టర్ ఓ ఆనంద్

**ఉదయగిరి ఏప్రిల్ 03 సూర్య న్యూస్** రైతులంతా సహకరిస్తేనే రీ సర్వే విజయవంతంగా ముందుకు కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని నందిపాడు ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో సక్ష్యం పథకం కింద చేపట్టిన ఇంకుడుగుంతు, పెరటితోట, పంపిణీ చేసిన సామాగ్రితోపాటు చిన్నారుల ఎత్తు, బరువులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వెంకటంపేట సచివాలయంలో రీ సర్వే పై రైతులతో గ్రామసభ నిర్వహించి అవగాహన కల్పించి ర్యాలీ చేపట్టారు. గ్రామానికి సమీపంలో ఉపాది హామీ పథకం కింద మూగజీవాల తాగునీటి కష్టాలు తీర్చే నీటితొట్టి నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ కాలంలో భూముల రీ సర్వే జరిగిందని, వందేళ్ల తరువాత మరలా ఇప్పుడు జరుగుతుందన్నారు. గతంలో చైన్ల ద్వారా రీ సర్వే చేసేవారని, ప్రస్తుతం జీపీఎస్ విధానంలో రీ సర్వే చేస్తుండడంతో ఏలాంటి తప్పిదాలు ఉండవన్నారు. పటా, అసైన్మెంట్






భూముల్లో వివాదాలు అధికంగా ఉన్నాయని, రీ సర్వేను సద్వినియోగం చేసుకుని సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. మరలా సర్వే ఎప్పుడు జరుగుతుందో చెప్పలేమన్నారు. రైతులకు నోటీసులు జారీ చేసిన అనంతరమే రీ సర్వే చేపట్టాలన్నారు. రైతులు సైతం నోటీసులను అందుబాటులో ఉంచుకుని పేర్లు, విస్తీర్ణం సరి చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు వై నాగరాజు, ఎంపీడీవో మల్లికార్జున, సీడీపీవో సునీత, పీఆర్, ఆర్ డబ్ల్యూఎస్ డీఈలు మణికుమార్, రామకృష్ణరావు, ఐసీడీఎస్ సూపర్వైజర్ షాను, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్ట్ ఫెస్టివల్‌ను...
# విజయవంతం చేద్దాం

**: వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ**

**వీసీ ప్రసన్నశ్రీ కి కళల పట్ల ఆసక్తి ప్రశంసనీయం**

**ఏపీ స్టేట్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి**


**తూర్పుగోదావరి /రాజానగరం ఏప్రిల్ 03 సూర్య న్యూస్:-** నేడు 4వ తేదీన సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరంలో జరుగుతున్న "అమరావతి చిత్రకళా వీధి - ఆంధ్రస్ మోస్ట్ వైబ్రంట్ ఆర్ట్ ఫెస్టివల్"కు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పూర్తి సహకారం అందిస్తుందని, సమష్టిగా ప్రోగ్రాం ను విజయవంతం చేద్దామని వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ అన్నారు.




గురువారం యూనివర్సిటీ సెమినార్ హాల్ లో అమరావతి చిత్రకళా వీధి ప్రోగ్రామ్ కు సంబంధించి ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లకు శిక్షణ మరియు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ, ఏపీ స్టేట్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి.ఆర్.వో ఆనంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ అమరావతి చిత్రకళా వీధి - ఆంధ్రస్ మోస్ట్ వైబ్రంట్ ఆర్ట్ ఫెస్టివల్ కు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. విభాగం నుండి 120 మంది వాలంటీర్లు సహకారాన్ని అందిస్తారని తెలిపారు. మన కళలు, సంస్కృతిని తెలియజేసే కార్యక్రమాలలో విద్యార్థులంతా ఉత్సాహంగా పాల్గొని యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావాలన్నారు. నిండు గర్భిణి అయినప్పటికి కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అలాగే వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విశ్వవిద్యాలయం నుండి 38 మంది కళాకారులు, వివిధ ఆర్ట్స్ ను ప్రదర్శించేందుకు 12 మంది కళాకారులు, హస్తకళలను ప్రదర్శించేందుకు ఏడుగురు విశ్వవిద్యాలయం నుండి హాజరవుతున్నారని చెప్పారు. కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి మాట్లాడుతూ "అమరావతి చిత్రకళా వీధి - ఆంధ్రస్ మోస్ట్ వైబ్రంట్ ఆర్ట్ ఫెస్టివల్" ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే తొలిసారిగా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నకార్యక్రమం అని దీనికి సహకరిస్తున్న అందరికి ధన్యవాదాలు తెలుపారు. కళలను సంస్కృతిని ఎంతగానో ఆదరిస్తున్న ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ నన్నయ విశ్వవిద్యాలయం వీసీ గా ఉండటం హర్షనీయమని ప్రశంసించారు. "అమరావతి చిత్రకళా వీధి - ఆంధ్రస్ మోస్ట్ వైబ్రంట్ ఆర్ట్ ఫెస్టివల్" ప్రోగ్రామ్ ను చెప్పినప్పుడు ఎంతో ఆనందంగా అవసరమైన సూచనలు సలహాలు అందించారని అన్నారు. లైవ్ ఆర్ట్ క్రియేషన్స్, ఆర్ట్ ఎగ్జిబిషన్ అండ్ ఇన్స్టాలేషన్, హస్తకళా ప్రదర్శనలు, ఆర్టిస్ట్ టాక్ సెషన్, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆర్టిస్ట్ అవార్డు అండ్ రికగ్నిషన్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి.ఆర్.వో. ఆనంద్, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డా.పి.వెంకటేశ్వరరావు, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ఎం.గోపాలకృష్ణ, ఎ.ఎం.శిరీషా, ఎల్.సుజాత, ఎస్.రాజ్యలక్ష్మి, ఎల్.ముత్యాలనాయుడు, అప్పలరాజు, కె.రాజరాజేశ్వరిదేవి తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని మహిళను హక్కున చేర్చుకున్న
# సింహాద్రి భవాని

**బోగోలు ఏప్రిల్ 03సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని కడనూతల గ్రామంలో మతిస్థిమితం లేకుండా తిరుగుగుతున్న హైమావతి 35 సం అను మహిళను స్థానిక సచివాలయం సిబ్బంది మరియు అంగన్ వాడి సిబ్బంది ద్వారా తెలుసుకున్న ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ స్వచ్ఛంద సేవాసంస్థ డైరక్టర్ డాక్టర్ సింహాద్రి రావు భవానిలు చేరదీసి ఆదరణకేంద్రంలో ఆదరణ కల్పించారు.




ఈ సందర్భంగా సింహాద్రి రావు మాట్లాడుతూ మతి స్థిమితం లేని మహిళను ఆదరణకేంద్రంలో చేర్చుటకు సహకరించిన స్థానిక యస్ ఐ భోజ్యానాయక్ మహిళా పోలీసు జయశ్రీ అంగన్ వాడి టీచర్ బాల త్రిపుర సుందరి నిర్మల లకు కృతఘ్నతలు తెలుపుతున్నాని త్వరలో హైమావతి వివరాలు తెలుసుకొని తన వారితో పంపుతామని అవసరమైతే వైద్య సహాయమందిస్థామని తెలిపారు. అలాగే ఆమె వివరాలు ఎవరికైనా తెలిసిన యెడల తెలపాలని కోరారు అభాగ్యులకు ఆదరణ కేంద్రం ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన చెప్పారు ఆమె కుటుంబ సభ్యులు తన వద్దకి చేరుకునే అంతవరకు తనను చాలా జాగ్రత్తగా చూసుకుంటామని ఆమె వివరాలు కొరకు ఆ పత్రికలో కూడా వేపిస్తామని సింహాద్రి చెప్పారు.

## రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కోకో
# రైతుల సమస్యలు

**కోకో గింజలు కొనుగోలు, ధర సమస్యలు వెంటనే పరిష్కరించి రైతులను ఆదుకోవాలి**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని కోరిన కోకో రైతుల సంఘం నాయకులు**

**ఏలూరు ఏప్రిల్ 03 సూర్య న్యూస్ :** కోకో రైతుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం తీసుకువెళ్ళింది. ఈరోజు అమరావతి వెలగపూడి లోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ మరియు ఉద్యాన శాఖా మంత్రి కింజరాపు అచ్చెం నాయుడు సమక్షంలో కోకో గింజలు కొనుగోలు, ధరల సమస్యలపై చర్చలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం నాయకులు అచ్చెం నాయుడుకు వినతిపత్రం అందజేశారు. వివిధ కంపెనీల ప్రతినిధులు, రాష్ట్ర ఉద్యాన శాఖ ఉన్నతాధికారులు సంయుక్త సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. కేశవరావు ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు పానుగంటి అచ్యుతరామయ్య, బోళ్ళ వెంకట సుబ్బారావు, కోనేరు సతీష్ బాబు, గుది బండి వీరారెడ్డి, జాస్తి కాశీ బాబు, డి.నరేష్, కొప్పిశెట్టి ఆనంద వెంకటప్రసాద్, ఉప్పల కాశీ తదితరులు మాట్లాడారు. అంతర్జాతీయ మార్కెట్ ధర ప్రకారం కోకో గింజలు కొనుగోలు చేయాలని, అన్ సీజన్ గింజలు వెంటనే కొనుగోలు చేసి కోకో రైతులను ఆదుకోవాలని కోరారు. కోకో తోటలు కౌలుకు తీసుకున్న కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీలు మాత్రం తమ ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తూ కోకో రైతులను మోసం చేస్తున్నాయని కోకో రైతుల సంఘం నాయకులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. విదేశీ కోకో గింజల దిగుమతులు ఆపాలని, దేశీయంగా రైతుల నుండి కోకో గింజలు కొనుగోలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా కోకో రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 7వ తేదీ లోపు అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం కోకో ఈ గింజలకు ధర ఇచ్చేలా, అన్ సీజన్ గింజలు కొనుగోలు కొనుగోలు చేసేలా కంపెనీలు తమ నిర్ణయాన్ని చెప్పాలని మంత్రి ఆదేశించారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వమే తగు నిర్ణయం తీసుకుంటుందని, కోకో రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## పీఎం సూర్య ఘర్ పథకాన్ని...
# సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోండి

**వినియోగదారుల విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించండి**

**విద్యుత్ సబ్ స్టేషన్ల స్థల సేకరణ ప్రతిపాదనలు సిద్ధం చేయండి:జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ఏప్రిల్ 03 సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించి ప్రజలలో అవగాహన తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యుత్ అధికారులు, వెండర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పీఎం సూర్య ఘర్, కుసుమ్ పథక అమలుపై జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ వినియోగదారుల విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలలో అవగాహన తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు 87,632 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు సూర్య ఘర్ సోలార్ ప్యానల్ కనెక్షన్ల కోసం పేర్లు నమోదు చేయించుకున్నారన్నారు. పీఎం సూర్య ఘర్ సంబంధించి ప్రతి నియోజకవర్గంలో పదివేల ఇళ్లపై సోలార్ ఫలకలు ఏర్పాటు చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించారని కేటాయించిన లక్ష్యాన్ని అధిగమించి లక్ష గృహాలకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికల సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక కిలో వాట్ యూనిట్ ఏర్పాటు చేసుకుంటే 30 వేలు, రెండు కిలో వాట్ లకు 60 వేలు,






మూడు కిలోమీటర్ యూనిట్లకు 78 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. మిగిలిన మొత్తాన్ని బ్యాంకుల నుండి రుణం సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రతి ఇంటింటికి వెళ్లి వినియోగదారులకు వివరించేలా సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లను ఆదేశించాలని విద్యుత్ ఈఈ, డిఈలను కలెక్టర్ సూచించారు. సోలార్ ప్యానల్ నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్తును పవర్ గ్రిడ్ కు పంపించి గ్రిడ్ ద్వారా విద్యుత్ సరఫరా అందించే విషయాన్ని కూడ వినియోగదారులకు స్పష్టంగా అర్థమయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. మండలాలో స్థానికంగా ఉన్న వెండర్లను గుర్తించి ఆయా ప్రాంతాలను కేటాయించాలని కలెక్టర్ సూచించారు. నమోదు చేసుకున్న వినియోగదారులకు ఆలస్యం లేకుండా త్వరితగతిన ఆమోదించి సోలార్ ప్యానల్ ఏర్పాటుకు వెండర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన ప్యానెల్ లను చెన్నై, బెంగళూరు, హైదరాబాదులో నుండి ముందుగానే తెప్పించుకోవాలని వెండర్లకు కలెక్టర్ సూచించారు. పీఎం కుసుం పథకం కింద జిల్లాలో 130 విద్యుత్ సబ్ స్టేషనులకు అవసరమైన స్థలాల సేకరణకు ప్రతిపాదనలు ఇవ్వాలని కలెక్టర్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. మిడుతూరు మండలం కడుమూరు గ్రామంలో 143 ఎకరాల స్థలాలను స్వాధీనం చేసుకోవాలన్నారు. అలాగే కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లకు గుర్తించిన మూడువేల ఎకరాలను కూడా విద్యుత్ సబ్ స్టేషన్ల ఏర్పాటుకు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సుధాకర్ కుమార్, ఈఈ టెక్నికల్ నాగేశ్వరరావు, నంద్యాల ఈఈ శ్రీనివాసులరెడ్డి, డోను ఈ ఈ కమలాకర్ రావు, ఎల్డిఎం రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా భక్తులకు అన్నదానం

**అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన జంపాల**

**ఏపీ స్టేట్ బ్యూరో /ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 03సూర్య న్యూస్ :** కొండపల్లి పట్టణంలోని 'బి' కాలనీ నూతనంగా నిర్మాణం అవుతున్న శ్రీ షిరిడి సాయిబాబా గుడి వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



షిరిడి సాయిబాబాకు అత్యంత ఇష్టమైన ప్రతి గురువారం నాడు అన్నదాన కార్యక్రమం ఆనవాయితీగా జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా అన్నదానం చేశారు. అనంతరం నిర్మాణంలో ఉన్న గుడిని పరిశీలించారు. ప్రతి గురువారం భక్తులకు అన్నదానం చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈనెల 13 న నూతన గుడిలో సాయిబాబా పాలరాతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరగనుంది. పూర్తి ఏర్పాట్లు చేస్తున్నారు గుడి కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో టిడిపి మున్సిపాలిటీ అధ్యక్షులు చుట్టు కుదురు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా వికాస కేంద్రం పనులు త్వరితగతన పూర్తి చేసి
# క్రీడాకారులకు అందుబాటులో తీసుకురావాలి

**ఎమ్మెల్యే బత్తుల బలరాం**

**తూర్పుగోదావరి సీతానగరం ఏప్రిల్ 03 సూర్య న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని రఘుదేవపురం, మల్లంపూడి ఆర్ & బి రోడ్డు పనులు ఏప్రిల్ 15 నుంచి ప్రారంభించాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆదేశించారు. గురువారం ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు ,కాంట్రాక్టర్లు సమవేశంలో ఆయన మాట్లాడుతూ సీతనగరం రోడ్డు సత్వరం ప్రారంభించాలని తెలిపారు.






రాజానగరం నియోజవర్గంలో 326 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రోడ్లు ఉన్నాయని అందులో 30 రోడ్లు ఎం.డి.ఆర్ కింద, 6 రోడ్లు స్టేట్ హైవేస్ కింద ఉన్నాయని ఈ రోడ్లన్నీ పటిష్టతకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. రాపాక రోడ్డు మెట్ట గంగాలమ్మ గుడి వరకు బాగా పాడయ్యిందని, దాదాపు 3 కిలోమీటర్లు రోడ్డు రిపేర్లు అవసరమని వెంటనే ఈ రోడ్ నిర్మాణం చేపట్టాలన్నారు.. కోటికేశవరం , నాగంపల్లి మూడు కిలోమీటర్ల రోడ్డుకు నిధులు మంజూరయ్యాయని వెంటనే పనులు ప్రారంభించాలి. రాజానగరం ,గాదరాడ రోడ్డు పది కిలోమీటర్లు రోడ్డు, నాగంపల్లి,చిన కొండేపూడి రోడ్డు ఎనిమిదిన్నర కిలోమీటర్లు వెంటనే నిర్మించాలని ఆయన తెలిపారు. అలాగే రాజానగరం పిడపర్తి రోడ్డు మూడున్నర కిలోమీటర్లు, నామవరం ఎర్రంపాలెం 7:30 కిలోమీటర్లు, కొండగుంటూరు ,సంపత్ నగరం రోడ్డును వెంటనే ప్రారంభించాలని అన్నారు. శ్రీకృష్ణపట్నం ,కానవరం , రాధేయపాలెం , 4 కి.మీ.రోడ్డు త్వరితగతిన అభివృద్ధి చేయాలని తెలిపారు. నరేంద్రపురం, కొత్త వెలుగుబంద, చక్రద్వారబంధం రోడ్డు పది కిలోమీటర్లు ప్యాచ్ వర్క్ కంప్లీట్ అయిందని, మిగిలిన పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే బత్తుల తెలిపారు. సీతానగరం క్రీడా వికాస కేంద్రం పనులు త్వరితగతన పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులో తీసుకురావడానికి వెంటనే మిగిలిన ఉన్న పనులు పూర్తి చేయాలని సంబంధింత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ, ఈఈ, డి.ఈ, ఏఈ లు మరియు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# తిరుపతి - పళని మధ్య ఆర్టీసీ సర్వీసు ప్రారంభం

**బస్సు సర్వీసు ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**షష్ట షణ్ముఖ యాత్ర సందర్భంగా పళనిలో భక్తులకు ఇచ్చిన హామీని నెరవేర్చిన పవన్ కళ్యాణ్**

**ఏపీ స్టేట్ బ్యూరో/మంగళగిరి ఏప్రిల్ 03సూర్య న్యూస్ :** తిరుపతి-పళని ఆధ్యాత్మిక క్షేత్రాల మధ్య ఆంధ్రప్రదేశ్ నుంచి




నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు గురువారం ప్రారంభించారు. మంగళగిరి క్యాంపు కార్యాలయంలో వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో కలిసి నూతన బస్సు సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బస్సులో కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఈ ఏడాది ఫిబ్రవరిలో తమిళనాడులో షష్ట షణ్ముఖ యాత్ర చేపట్టాను. యాత్రలో భాగంగా పళని కొండపై వెలసిన సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకున్నాను. ఈ సందర్భంగా అక్కడి భక్తులు పళని నుంచి తిరుపతికి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొవలసి వస్తోందని, రెండు, మూడు బస్సులు మారాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు తమిళనాడు స్టేట్ కందన్ ఛారిటబుల్ ట్రస్ట్, పళని టౌన్ సిటిజన్ ఫోరమ్ సభ్యులు శ్రీ బాలాజీ, శ్రీ సుబ్రహ్మణ్యం వినతి పత్రం అందించారు. వెంటనే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా...ఆ మురగన్ ఆశీస్సులతో



అరగంటలోనే అనుమతి లభించింది. 505 కిలోమీటర్లు... 680 రూపాయలు కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆశీస్సులతో తిరుపతి- పళని మధ్య రెండు లగ్జరీ బస్సులతో సర్వీసులు ప్రారంభించాం. తిరుపతి నుంచి పళనికి, పళని నుంచి తిరుపతికి ఒకే సమయంలో ఈ రెండు బస్సులు మొదలవుతాయి. 505 కిలోమీటర్ల ఈ ప్రయాణం దాదాపు 11 గంటలపాటు సాగుతుంది. తిరుపతి నుంచి రాత్రి 8 గంటల సమయంలో మొదలైన బస్సు చిత్తూరు, క్రిష్ణగిరి, ధర్మపురి మీదుగా ఉదయం 7 గంటల సమయంలో పళని చేరుకుంటుంది. అలాగే పళని నుంచి రాత్రి 8 గంటల సమయంలో మొదలైన బస్సు తిరుపతికి ఉదయం 7 గంటల సమయంలో చేరుకుంటుంది. భద్రతతో కూడిన ప్రయాణం ఇవ్వాలని ఈ సర్వీసులను ప్రారంభించాం. పెద్దలకు రూ.680, చిన్నపిల్లలకు రూ. 380గా టికెట్ ధరలు నిర్ణయించారు. ఇది కలియుగ దైవం వెంకన్న భక్తులకు, అలాగే మురగన్ ఆరాధించే భక్తులకు అనుసంధానంగా నిలుస్తుంద"ని అన్నారు.

**భక్తుల అభీష్టం మేరకు బస్ సర్వీసు :** మండిపల్లి రాంప్రసాద్



రెడ్డి రవాణా శాఖ మంత్రి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి - పళని రెండు ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలు. ఈ రెండు క్షేత్రాలను కలుపుతూ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. భక్తుల అభీష్టం మేరకు ఈ సర్వీసును అందించడం వల్ల అందరికీ మేలు కలుగుతోంది. రెండు రాష్ట్రాల భక్తుల మధ్య సుహృద్భావ వాతావరణం ఏర్పాటుకు ఇది బాటలు వేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ , శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ , తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు ,ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు , ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్ , ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు , నెల్లూరు జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 04 ఏప్రిల్, 2025

## వక్ఫ్ సవరణ చట్టం...
# భారతదేశ లౌకిక వ్యవస్థకు గొడ్డలి పెట్టు

**చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ**



**చిలకలూరిపేట ఏప్రిల్ 03సూర్య న్యూస్ :** భిన్నత్వంలో ఏకత్వం సిద్ధాంతం ద్వారా లౌకికవాదానికి మాతృకగా నిలిచిన భారత దేశంలో వక్ఫ్ చట్టానికి సవరణలు తీసుకురావాలని ప్రయత్నించడం ద్వారా భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి లౌకికవాదానికి గొడ్డలిపెట్టుగా వ్యవహరిస్తుందని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ విమర్శించారు.. లౌకికవాద భారత దేశంలో ప్రభుత్వాలకు, పాలకులకు మతాలు, ప్రార్థనా మందిరాలు, ఏ మతానికి సంబంధించినవి అయినప్పటికీ మతపరమైన ఆస్తులకు సంబంధించి ఏదైనా వివాదం ఏర్పడితే తప్ప జోక్యం చేసుకోవలసిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు? కొన్ని వందల సంవత్సరాల కాలం పాటు దేశాన్ని పరిపాలించిన ఇస్లాం పాలకులు వారి ప్రార్థన మందిరాల నిర్వహణ కోసం కేటాయించిన భూములు,భవనాలు అన్యాక్రాంతం కాకుండా ఇస్లాం మతానికి చెందిన వారితో పాటు ఎవరూ కూడా ఆస్తులు అమ్మకుండా నిరోధించడం కోసం కట్టుదిట్టంగా ఏర్పాటు చేసుకున్న వ్యవస్థ వక్ఫ్ బోర్డు అని అన్నారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కమిటీ విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఇస్లాం మత విశ్వాసాలను దెబ్బతీయడమే తప్ప సాధించిన ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. అత్యంత విలువైన వక్ఫ్ ఆస్తులు మీద పెత్తనం చెలాయించడానికే వక్ఫ్ చట్టానికి సవరణలు తీసుకురావాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, రాష్ట్రంలో ముస్లింల ఓట్లతో గద్దెనెక్కిన ఎన్డీఏ కూటమిలో భాగస్వాములుగా ఉన్న తెలుగుదేశం జనసేన పార్టీలు బహిరంగంగా భారతీయ జనతా పార్టీ తీసుకుంటున్న ఇస్లాం మత వ్యతిరేకమైన వక్ఫ్ చట్ట సవరణ నిర్ణయాలకు మద్దతు ప్రకటించడం ఎన్నికల ముందు వారి మద్దతు తీసుకుని గెలిచి ఇప్పుడు అవసరం తీరాక వారికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవడం నమ్మించి ద్రోహం చేసినట్లు కాదా అని ప్రశ్నించారు . ఈ దేశంలో లౌకికవాదాన్ని కాపాడాలన్నా అణగారిన వర్గాల వారికి అండగా నిలవాలన్నా మైనారిటీ వర్గాలైన ముస్లింలు క్రైస్తవులు బౌద్ధులు జైనులు సిక్కులు జొరాస్ట్రియన్లకు, హిందూమతం లో అణిచివేతకు గురౌతున్న వర్గాల వారికి అండగా నిలవాలన్న, భిన్నత్వంలో ఏకత్వం అనే మన దేశ మూల సిద్ధాంతాన్ని పరిరక్షించాలన్న రాహుల్ గాంధీ నాయకత్వమే శరణ్యం అని రాధాకృష్ణ అన్నారు.

## చలో విజయవాడ కార్యక్రమంనకు మునిసిపల్ పారిశుద్ధ్య
# కార్మికులకు అనుమతి ఇవ్వాలి

**సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ వినతి**



**ధర్మవరం ఏప్రిల్ 03 సూర్య న్యూస్** పట్టణం లో మున్సిపల్ కార్యాలయంలో సిఐటియు మండల కన్వీనర్ జె వి రమణ, కో కన్వీనర్ టి.అయుబ్ ఖాన్ , కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఏం. బాబు, ముకుంద, లక్ష్మి ఓబులేసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఆప్కాస్ పద్ధతిని రద్దు చేసి కాంట్రాక్టు విధానం అమలు చేయాలనే ఆలోచనలను విరమించుకోవాలని, అలాకాని పక్షంలో కార్మికులకు రెగ్యులర్ చేయాలన్నారు.ఇప్పటికే కార్మికులకు కనీస వేతనాలు అమలు కాక అనేక విధాలుగా ఇబ్బందులకు గురి అవుతున్నారని, కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని, చనిపోయిన కార్మిక కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించక పోవడంతో వారు అనేక ఇబ్బందులకు గురవుతుంటే, ఇప్పుడేమో పుండు మీదకారం చల్లినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ పద్ధతిని రద్దుచేసి కాంట్రాక్ట్ విధానాన్ని అమలు చేస్తామని చెప్పడం కార్మికులకు మరింత నష్టం కలిగించే విధంగా ఉన్నదని, రాష్ట్ర ప్రభుత్వం.ఇటువంటి దుర్మార్గపు కాంట్రాక్టు విధానాల్ని.వెంటనే విరమించుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్మికులు రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మాత్యులకు వినతి పత్రం ఇవ్వడంకోసం. విజయవాడ వెళ్లడానికి అనుమతి ఇవ్వాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్,కి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చెన్నకేశవులు, ప్రసాద్ ,ఓబులప్ప, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ముందస్తుగా పత్తి విత్తనాలు విత్తుకోవద్దు

**వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్**



**సి.బెలగల్ ఏప్రిల్ 03 సూర్య న్యూస్** మండలంలోని మండల వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ పద్ధతులను ఉద్దేశించి రైతులు ముందస్తుగా ఎవరు పత్తి పంట విత్తుకోవద్దని తెలియజేశారు. సాధారణంగా ఖరీఫ్ సీజన్లో జూలై మాసం నందు సాగు చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా రైతు సోదరులకు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు ట్రాక్టర్ పనిముట్లు కావాల్సిన వారు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్ర ఇన్చార్జి ను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.అదేవిధంగా వేసవికాలంలో సాగు చేయవలసిన వ్యవసాయ పద్ధతుల గురించి వ్యవసాయ అధికారి తెలియజేశారు. లోతైన వేసవి దుక్కులు దున్నుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

## వితంతువులు మరియు డయాలసిస్ వారికి
# నూతన పెన్షన్లు పంపిణీ



**చింతలపూడి ఏప్రిల్ 03 సూర్య న్యూస్:** చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామ పంచాయతీ పరిధిలో తెలుగుదేశం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో, ఇటీవల కాలంలో, భర్త చనిపోయినటువంటి వారికి, ఈరోజు వితంతు పెన్షన్లు ఐదుగురు అర్హులైనటువంటి వారికి ఈ రోజు పెన్షన్ ప్రగడ వరం ఎక్స్ ఎంపీటీసీ,రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఇవ్వటం జరిగింది. మరియు ఒక డయాలసిస్ పేషెంట్ కి 30, వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీ సిబ్బంది, మరియు ఎన్డీఏ కూటమి నాయకులు చిలుకూరి. శ్రీనివాసరెడ్డి, టి.వెంకట్రావు, బేతి.నాగేశ్వరరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# వాడపల్లి కళ్యాణోత్సవాలు విజయవంతం చేయాలి

**: జిల్లా కలెక్టర్ రావిరాల కిషోర్**

**ఉన్నత అధికారులతో జిల్లా కలెక్టర్ కిషోర్, జాయింట్ కలెక్టర్ నిశాంతి, జిల్లా ఎస్పీ కృష్ణారావు సమీక్షా సమావేశం**

**పాల్గొన్న కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ రావు**







**కోనసీమ/ఆత్రేయపురం బ్యూరో ఏప్రిల్ 03 సూర్య న్యూస్ :** కోనసీమ తిరుమల తిరుపతి వాడపల్లి వార్షిక కళ్యాణోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు సిద్ధం చేయాలని కోనసీమ జిల్లా కలెక్టర్ రావిరాల కిషోర్ పేర్కొన్నారు. గురువారం వివిధ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక కొత్తపేట నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అధ్యక్షత వహించి ఉన్నత అధికారులు ఏమేమి చర్యలు తీసుకుంటు న్నారు, అన్న విషయాలపై మాట్లాడారు. జిల్లా కలెక్టర్ రావిరాల కిషోర్, జాయింట్ కలెక్టర్ నిశాంతి, జిల్లా ఎస్పీ కృష్ణారావు, కొత్తపేట ఆర్డీవో శ్రీకర్, డి.ఎస్.పి సుంకర మురళి మోహన్, పలు సమాధిత అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ పాల్గొని సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. కోనసీమ తిరుమల తిరుపతి వాడపల్లిలో ఏప్రిల్ 7 తారీఖు నుండి 13వ తారీకు వరకు జరగబోయే వార్షిక కళ్యాణోత్సవాలు, విజయవంతంగా నిర్వహించాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. తీర్థ కళ్యాణోత్సవాలకు అలాగే రథోత్సవాలకు, గోదావరి ఒడ్డున చక్ర తీర్థం ఉత్సవాలకు, లక్షలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీరాజ్, విద్యుత్తు, ఆర్ డబ్ల్యు ఎస్, ఆర్టీసీ, హెడ్ వర్క్స్, ఎలక్ట్రికల్ కరెంట్, హెల్త్, అగ్నిమాపక సిబ్బంది, శాఖల అధికారులు తీసుకుంటున్న చర్యలు వివరించారు. ఏపీ ఆర్టీసీ అధికారులు వివిధ డిపోల నుండి, నడుపుతున్న బస్సుల వివరాలు కలెక్టర్ కు తెలిపారు. అలాగే వివిధ పోలీస్ స్టేషన్ నుంచి సిబ్బంది డీఎస్పీలతో సహా, సీఐలు ఎస్ఐలతో, బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఎస్పి కృష్ణారావు అన్నారు. ఉప కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు,ఆలయ సిబ్బందితో ఆలయ పరిసరాలు ఎప్పటికప్పుడు ఆలయ పరిసరాలు పరిశీలిస్తూ భక్తులకు కావలసిన సౌకర్యాలు, చంటి పిల్లలకు పాలు బిస్కెట్లు, మంచినీళ్లు స్వామి వారి దర్శన ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతూ ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు తెలియపరుస్తున్నామని, కలెక్టర్ కు వివరించారు. డి ఎల్ పి ఓ, ఎంపీడీవోలతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని, సంబంధిత వారితో మాట్లాడుతూ, ఆలయ పరిసరాలు శుభ్రత ఉండేలా, సిబ్బందికి తగుచూచనలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్, తహసిల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో వెంకట రామన్, ఎస్సై రాము సంబంధిత ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తో
# టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ మర్యాదపూర్వక భేటీ



**రాజమహేంద్రవరం /నిడదవోలు ఏప్రిల్ 03సూర్య న్యూస్:-** నిడదవోలు నియోజకవర్గం టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ తాడేపల్లి లోని మంత్రి నివాసం లో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, టెంపుల్ టూరిజం రంగంలో తీసుకోవాల్సిన ముందడుగు, మరియు ప్రభుత్వ విధానాలపై ఇద్దరు మంత్రులు సంప్రదింపులు జరిపారు. అలాగే, పరస్పర సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా అమలు చేయాలని నిర్ణయించుకున్నారు.ఈ సమావేశం సౌహార్ద్రపూర్వక వాతావరణంలో కొనసాగి, భవిష్యత్ టెంపుల్ టూరిజం పలు అభివృద్ధి విషయాలు తదితర కార్యాచరణపై విశేషమైన చర్చలు జరిగాయి.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం
# ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బత్తుల

**పూడికతీత పనులు, జంగిల్ క్లియరెన్స్ వంటి పనులు వెంటనే చేపట్టాలి**





**తూర్పుగోదావరి /రాజానగరం ఏప్రిల్ 03 సూర్య న్యూస్:** రాజా నగరం నియోజవర్గంలో వివిధ సాగునీటి పథకాలు, ప్రాజెక్టుల కింద ఓ అండ్ ఎం పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సూచించారు. గురువారం తన కార్యాలయంలో జరిగిన ఇరిగేషన్ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎత్తిపోతల పథకాలు, వివిధ కాలవలు, ఉపకాలవలలో పూడికతీత పనులు, జంగిల్ క్లియరెన్స్ , కలుపుతీత వంటి పనులు వెంటనే చేపట్టడానికి వీలుగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. చాగల్నాడు, తొర్రిగడ్డ, పాతవెంకటనగరం, కొత్త వెంకటనగరం, పుష్కర పథకాల కింద ప్రతిపాదనలు అధికారులు సిద్ధం చేసి ఎమ్మెల్యే కి అందజేశారు.

## జాతీయ రహదారుల కూడలిలల్లో అండర్ ఫాస్ లు, క్రాసింగ్ లు ఏర్పాటు చేస్తూ, నల్లమల అరణ్యంలో జాతీయ రహదారి పనులు
# వేగవంతం చేయండి

**కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కోరిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**నంద్యాల ఏప్రిల్ 03సూర్య న్యూస్ :** కర్నూలు నుండి రాజధాని అమరావతికి చేరుకునేందుకు కీలకమైన కర్నూలు - దోర్నాల 131 కిలోమీటర్ల దూరం 340 %జ%



జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరణ చేసి పనులు జరుగుతున్నాయని, శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు నుంచి ప్రకాశం జిల్లా దోర్నాల మధ్యలోని నల్లమల అరణ్యం లో ఘాట్ రోడ్డు నిర్మాణం పనులు కూడా వేగవంతం చేయాలని కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరిని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.గురువారం ఢిల్లీలోని జాతీయ రహదారుల కేంద్ర మంత్రి కార్యాలయంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి నంద్యాల జిల్లా లో నిర్మాణంలో ఉన్న, నిర్మాణం చేయాల్చిన జాతీయ రహదారుల వల్ల రైతులు, సమీప గ్రామాల ప్రజలకు ఎదుర్కొంటున్న సమస్యలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. నందికొట్కూరు, శ్రీశైలం నియోజకవర్గం మండలంలో 340 %జ% కర్నూలు - దొర్నాల హైవేల కూడలిలో ఉన్న అండర్‌పాస్‌లు, క్రాసింగ్‌లు నిర్మించాలని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు.

# హిందూపురంలో శాంతి సంఘ సమావేశం

**హిందూపురం ఏప్రిల్ 03 సూర్య న్యూస్:** స్థానిక శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు గురువారం శాంతి





సంఘ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ సూగూరు ఆంజనేయస్వామి దేవాలయం నందు రాబోవు శ్రీరామ నవమి పండుగకు చేయబోవు శ్రీరాముని కళ్యాణోత్సవం మరియు లంకాదహనం ఇతర కార్యక్రమాలు ఎటువంటి ఇబ్బంది లేకుండా జరుగుటకు అన్ని శాఖల వారు బాధ్యతాయుతంగా ఉండాలని, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటారు కనుక ఎలాంటి గొడవలు, దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని తెలిపినారు.ఈకార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మైనుద్దీన్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా వాడపల్లి వేంకటేశ్వర స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహిస్తాం

**భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయం...అందరూ సహకరించాలి:ఎమ్మెల్యే సత్యానందరావు**









**ఆత్రేయపురం ఏప్రిల్ 03 సూర్య న్యూస్:**

కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు.వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న అనంతరం దేవస్థాన కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే సత్యానందరావు,కలెక్టర్ రావిలాల మహేష్ కుమార్,జాయింట్ కలెక్టర్ నిశాంతి,ఎస్పీ కృష్ణారావు,ఆర్డీఓ శ్రీకర్,డీఎస్పీ మురళీ మోహన్ సమీక్షా సమావేశం నిర్వహించగా వారితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లాడుతూ ఈ నెల 7 వ తేదీన ధ్వజారోహణ కార్యక్రమం,8 వ తేదీన రథోత్సవం మరియు స్వామి వారి కళ్యాణం మహోత్సవం జరుగుతుందని తెలిపారు.9 వ తేదీన పొన్న వాహన సేవ,10 వ తేదీన సదస్యం,మహాదాశీర్వచనము,11వ తేదీన తెప్పోత్సవం,12 వ తేదీన చక్రస్నానం,13 వ తేదీన శ్రీ పుష్పోత్సవం కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు.అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి కళ్యాణ మహోత్సవానికి హాజరవుతారని వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. వాడపల్లి డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ తో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## మిర్యాలగూడ లో రైతుకు...
# అందని మద్దతు ధర

**కేవలం 2200 రూపాయలకి ధాన్యం కొనుగోలు చేస్తున్న రైస్ మిల్లర్స్**

**పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం**

**బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**

**మిర్యాలగూడ టౌన్ ఏప్రిల్ 03 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ అత్యధిక రైస్ మిల్లులు ఉన్న ప్రాంతం మిర్యాలగూడ వ్యవసాయ రైతులు మద్దతు ధర అందకపోవడంతో తీవ్రంగా



మనోవేదనకు గురవుతామన్నారు అని మిర్యాలగూడలో బి సీ భవన్ లో.బిసి యువజన సంఘం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ మిర్యాలగూడ చుట్టుపక్క ప్రాంతాల్లో వ్యవసాయదారులు అందరు మిర్యాలగూడలో రైస్ మిల్లులకు ధాన్యం అమ్మడం జరుగుతుంది. గతంలో 2700 ధాన్యానికి ధర పలికినప్పటికీ నేడు మాత్రం 2200 మాత్రమే ధాన్యానికి ధర చెల్లిస్తూ రైతుల కష్టాన్ని దోచుకుంటున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడంతో రైస్ మిల్లర్లు సిండికేట్ గా మారి, రోజువారీగా ధాన్యం ధరలు తగ్గిస్తున్న కూడా ప్రభుత్వ యంత్రాంగం మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడంతో రైతులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు.మార్కెట్లో బియ్యం ధర 6000 రూపాయలు పలుకుతున్నప్పటికీ రైతు దగ్గర దాన్యం మాత్రం 2200 కి మాత్రమే కొనుగోలు చేయడంతో రైతుల కష్టానికి ప్రతిఫలం లేకుండా పోయింది అన్నారు. రైతు అంటే ప్రభుత్వానికి ఎందుకు ఇంత చులకన అత్యధిక పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేస్తే చివరకు రైతుకు మద్దతు ధర అందకపోవడంతో పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుని పరిస్థితి ఉందని ఆయన అన్నారు.ప్రభుత్వ యంత్రాంగం రైతులు పండించిన దాన్యంకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో దాసరాజు, సిద్ధం రాజు,నాయిని భాస్కర్, గంగాధర్,అంజి గౌడ్, ఉపేందర్,సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన
# రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**పలు రైల్వే ప్రాజెక్టులపై కేంద్ర మంత్రితో చర్చించిన టి.జి భరత్**

**అభివృద్ధి చెందుతున్న ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ గురించి చర్చించిన టి.జి భరత్**


**కర్నూలు ఏప్రిల్ 03సూర్య న్యూస్ :** కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ ఢిల్లీలో కలిశారు. ఈ



సందర్భంగా కర్నూలు నుండి ముంబైకి మరియు కర్నూలు నుండి విజయవాడకు కొత్త రైలు సర్వీసులను ప్రవేశపెట్టాలని కేంద్ర మంత్రిని కోరినట్లు టి.జి భరత్ తెలిపారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినపుడు కర్నూలు రాజధానిగా ఉన్న విషయాన్ని గుర్తు చేస్తూ ఈ ప్రాంతాన్ని రైల్వే పరంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని విన్నవించారు. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్‌లో ఎన్నో పరిశ్రమలు రానున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు. భవిష్యత్తులో ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా ఓర్వకల్లు మారబోతుందన్నారు. ఈ ప్రాంతానికి దేశంలోని ప్రధాన నగరాలతో రైలు రాకపోకలు ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించినట్లు టి.జి భరత్ తెలిపారు. ఈ రైల్వే సౌకర్యాలపై తప్పకుండా పరిశీలిస్తామని ఆయన చెప్పారన్నారు.

# బార్ అసోసియేషన్ నూతన కమిటి ఎంపిక

**ధర్మవరం ఏప్రిల్ 03సూర్య న్యూస్** ధర్మవరం బార్ అసోసియేషన్ నూతన కమిటీని సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఎంపిక చేశారు. ధర్మవరం కోర్టులోనున్న బార్



అసోసియేషన్ కార్యాలయంలో గురువారం నూతన కమిటీని ఎంపిక చేశారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పదవికి న్యాయవాదులు డీఎల్ఎన్ మూర్తి, కెసి చంద్రమౌళిలు పోటీపడ్డారు. సీనియర్ న్యాయ వాదులు వారిద్దరి మధ్య ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో మొత్తం 67 ఓట్లు పోలవగా డీఎల్ఎన్ మూర్తికి 36 ఓట్లు పడగా కెసి చంద్రమౌళికి 31 ఓట్లు వచ్చాయి. దీంతో 5 ఓట్ల మెజారిటీతో డీఎల్ఎన్ మూర్తి ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించాడు. అనంతరం నూతన కమిటీని సీనియర్ న్యాయవాదులు ఎంపిక చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎంఎ ఖరీమ్, ప్రధాన కార్యదర్శిగా డీఎల్ఎన్ మూర్తి, ఉపాధ్యక్షుడుగా నూర్ మహమ్మద్, సహాయ కార్యదర్శిగా బాల సుందరి, కోశాధికారిగా అబ్దుల్ సాబ్, కమిటీ సభ్యులుగా కెఎం రేష్మ, శివకుమార్, మోహన్ ప్రసాద్, నరసింహమూర్తి, పెద్దన్న, బాబా ఫకృద్దిన్, ప్రసాద్, మణికంఠలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులకు సీనియర్, జూనియర్ న్యాయవాదులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఖరీమ్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రధాన కార్యదర్శి డీఎల్ఎన్ మూర్తి మాట్లాడుతూ ఏడాదిపాటు న్యూస్ పేపర్, తాగునీటి వసతిని బార్ అసోసియేషన్‌కి ఉచితంగా తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చారు.

## 2 లక్షల విలువైన ట్రాన్స్‌ఫార్మర్‌లో
# రాగి తీగల చోరి

**ఆలమూరు ఏప్రిల్ 03సూర్య న్యూస్:** మండలంలోని జొన్నాడ లంక గ్రామంలో గోదావరి నది ఏటిగొట్టు సమీపాన ఏర్పాటుచేసిన ట్రాన్స్ఫార్మర్లో రాగి తీగలు చోరీకి గురైనట్లు



స్థానిక రైతులు తెలిపారు. ఆ పరిసర ప్రాంతాల్లో వ్యవసాయ పంట పొలాలకు సాగునీరు అందించేందుకు 25 కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను అధికారులు ఏర్పాటు చేశారన్నారు. అయితే బుధవారం రాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్తు సరఫరాను నిలిపివేసి ట్రాన్స్ఫార్మర్ ను ధ్వంసం చేసి దానిలోని రాగి తీగలను చోరీ చేశారన్నారు.ఈ ట్రాన్స్ఫార్మర్ విలువ సుమారు 2 లక్షల రూపాయల విలువ ఉంటుందని స్థానిక లైన్మెన్ తెలియజేశారు. దీనిపై సంబంధిత అధికారులు, పోలీస్ సిబ్బంది తగు చర్యలు తీసుకుని, ఆ ప్రదేశంలో మరొక ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని రైతులు కోరుచున్నారు.

# నిత్యం ట్రాఫిక్ జామ్ తో పద్మావతి నగర్ ప్రధాన కూడలి

**స్పీడ్ బ్రేకర్లు లేవు..హెచ్చరిక బోర్డులు కరువు...పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు..ట్రాఫిక్ నీ నియంత్రించేవారు ఎక్కడ..!**

**నంద్యాల ఏప్రిల్ 03సూర్య న్యూస్ :** వరుస ట్రాఫిక్ జామ్ తో నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ శ్రీనివాస కాలేజ్







,సహస్ర ఫుట్ కోర్ట్ గెలివి హాస్పిటల్, సర్కిల్లో వరుస ట్రాఫిక్ జామ్ తో బెంబేలెత్తుతుంది అసలే ఎండాకాలం,5 నుండి 20 నిమిషాల వరకు నిత్యం రద్దీగా ఉండే పద్మావతి నగర్ సర్కిల్లో ఇక్కడ ప్రైవేట్ హాస్పిటల్లో ఎక్కువగా ఉండడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు పట్టణ,ప్రయాణికు ఇక్కడ స్పీడ్ బ్రేకర్లు లేక వాహనదారులు అతివేగంతో రావడం పట్టణ ప్రజలను భయాందోళనకు గురవుతున్నారు ఇలా పద్మావతి నగర్ ప్రధాన కూడలి వద్ద వరుస ప్రమాదాలు వరుస ట్రాఫిక్ జామున్ తో పట్టణ ప్రజలు నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు రోజు సాయంత్రం ట్రాఫిక్ పోలీస్ పహార ఉండేది. రోజు సాయంత్రం పద్మావతి నగర్ ఏరియాలో ట్రాఫిక్ పోలీస్ ఎవరో ఒక కానిస్టేబుల్ ఉండి పర్యవేక్షించేవారు. అయితే గత కొద్ది రోజులుగా నంద్యాల పట్టణంలో ఏం దరిద్రం పట్టుకుందో గాని వరుస ట్రాఫిక్ జామలతో పాటు తరచూ ప్రమాదాలు జరుగుతుంటే పట్టణ వాసులు వాసులు బెంబేలు ఎత్తుతున్నారు.. ఇటీవల ఒక లారీ నీ వేగంగా ఒక ద్విచక్ర వాహనం ప్రమాదం చోటు చేసుకోగా అక్కడ స్థానికులు ట్రాఫిక్ పోలీస్ వారికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని తూతూ మంత్రంగా మమా అనిపించారు. ఇది ఇలా ఉండగా నంద్యాల పట్టణంలో శ్రీనివాస కాలేజ్, సహస్ర ఫుడ్ కోర్ట్ , గెలివి హాస్పిటల్ ,సర్కిల్లో లో రాత్రి సమయంలో 7:00 నుండి 8:30 మధ్య విపరీతమైన ట్రాఫిక్ జామ్ అలాగే వరుసగా లారీలు వెళ్లడం లోడ్ కు మించి తీసుకుని వెళ్లడం బైక్ ప్రయాణికులు..... ఒక్కదాని తర్వాత ఒకటి వెళ్లాల్సి ఉండగా అతివేగంతో ఎవరికి వాళ్లు ముందుకు వెళ్లాలని ఉత్సాహంతో వరుస ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.. వీటిని నియంత్రించేందుకు ట్రాఫిక్ పోలీస్ కనపడరు. పోలీసులకి సమాచారం అందించినా కానీ తూతూ మంత్రంగానే ఉంటుందని గతంలో స్పీడ్ బ్రేకర్లు లేవు.. హెచ్చరిక బోర్డులు కరువు.... అని సోషల్ మీడియాలో వార్తల రూపంలో రాసిన కానీ ప్రయోజనం ఏమీ లేదని పలువురు మాట్లాడుకోవడం విశేషం. పద్మావతి నగర్ ప్రధాన కూడలిలో రెస్టారెంట్లు, కార్పొరేట్ ఆసుపత్రులు,కాలేజీలు,టిఫిన్ సెంటర్ల వద్ద వాహనాలు నిలిపివేయడంతో ప్రధాన కూడలి కుదించుకుపోతుంది ...వన్ వే కావడంతో అసలు రోడ్డు ఉందా లేదా అనే డైనమాలో పట్టణ ప్రయాణికులు వాహనదారులు ఉన్నారు... పద్మావతి నగర్ ప్రధాన కూడాలి లో వాహనదారులు అతివేగంగా రావడంతో జరగరాని ఏదైనా ప్రమాదం జరిగితే ట్రాఫిక్ కానిస్టేబుల్ రావడం అక్కడ ఫోటో తీసుకోవడం వెళ్ళిపోవడం తప్ప ట్రాఫిక్ ని కంట్రోల్ చేయటం లేదనే వాదన వినిపిస్తుంది.. ఇకనైనా దీనిపైన జిల్లా ట్రాఫిక్ పోలీసు ఉన్నత అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

## భూ ఆక్రమణదారుల నీడలో
# మండల అధికారులు..!

**రామాపురం ఏప్రిల్0 3 సూర్య న్యూస్:** పట్టపగలే అక్రమంగా నిర్మిస్తున్న చూసి చూడనట్లు మండల సంబంధిత అధికారులు.గతంలో పలుమార్లు మండల పరిషత్ కి ఫిర్యాదులు



చేసిన పట్టించుకో పోగా కొత్తగా ఆక్రమణ చేస్తున్న వారికి సపోర్ట్ గా నిలవడం ఏమిటని మండల ప్రజలు వా పోతున్న వయనం ఈ విధంగా పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు రోడ్డుపైన చేపడుతున్న వాహనదారులకు ఎంతో ఇబ్బందికరంగా ఉన్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అన్నమయ్య జిల్లా టి. సుండుపల్లి మండలం సబ్ స్టేషన్ ఎదురుగా అక్రమంగా నిర్మిస్తున్న పట్టించుకోని అధికారులుసబ్ స్టేషన్ ఎదురుగా రోడ్లన్నీ సైతం కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు సబ్టేషన్ ఎదురుగా అక్రమాలకు పాల్పడుతున్న చూసి చూడనట్లు అధికారులుసబ్టేషన్ ఎదురు ఒకరి పోతే ఒకరు పోటీలతో అక్రమ నిర్మాణాలుఆక్రమించి ఏకంగా రేకుల షెడ్లు వేస్తున్న కూడా ఏ మాత్రం పట్టించుకోని అధికారులు పట్ట పగిలే ఆక్రమిస్తున్న కూడా అధికారులు స్పందించకపోవడంతో పలు విమర్శలు దారి తీస్తుంది. ఎవరి అండ దండలతో ఆక్రమిస్తున్నారు తెలియని పరిస్థితిలో ప్రజ మండల ప్రజలు అక్రమ నిర్మాణం వెంటనే జిల్లా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఎక్సైజ్ హెచ్ సి శ్రీనివాస్ కు
# ఎస్సైగా పదోన్నతి

**ఆలమూరు ఏప్రిల్ 03 సూర్య న్యూస్:** ఆలమూరు ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న గెడ్డం శ్రీనివాస్ కు ఎస్సైగా పదోన్నతి లభించింది. ఎక్సైజ్



శాఖలో పనిచేస్తున్న హెచ్సీలకు పదోన్నతులు కల్పించడంలో భాగంగా ఆలమూరు కార్యాలయంలో పనిచేస్తున్న శ్రీనివాస్ ను పదోన్నతికి ఎంపిక చేశారు. ఎస్సైగా పదోన్నతి లభించిన శ్రీనివాస్ ను ఆలమూరు ఎక్సైజ్ కార్యాలయంలోనే సబ్ ఇన్స్పెక్టర్గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఎక్సైజ్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ ను సిఐ నాగేశ్వరరావు తోపాటు పలువురు అభినందించారు.

## దేవనకొండ మండలాన్ని కరువుగా...
# ప్రకటించాలి : సిపిఎం

**దేవనకొండ ఏప్రిల్ 03 సూర్య న్యూస్ :** ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కరువు మండలాల ప్రకటన అశాస్త్రీయంగా ఉందని దీనివల్ల చాలా మండలాలకు అన్యాయం జరిగిందని



దేవనకొండ మండలాన్ని కరువు మండలంగా వెంటనే ప్రకటించాలని సిపిఎం జిల్లా నాయకులు బి వీరశేఖర్ డిమాండ్ చేశారు.ఈ మేరకు గురువారం నాడు స్థానిక తాసిల్దార్ కు రైతులతో కలిసి సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్ మండల కమిటీ సభ్యులు అశోక్ ,యూసుఫ్ భాషలు మాట్లాడుతూ ఖరీఫ్ మరియు రభి సీజన్లో మండల రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని అకాల వర్షాలు తుఫాన్లు నేపథ్యంలో సరైన దిగుబడి రాక భారీగా మండల రైతాంగం నష్టానికి గురైందని పేర్కొన్నారు వేరుశనగ , మిరప,పప్పు సెనగ రైతులు కనీసం పెట్టుబడులు కూడా తిరిగిరాని పరిస్థితి నెలకొందని వేరుశనగ ఎకరాకు మూడు నాలుగు బస్తాలు మాత్రమే దిగుబడి వచ్చిందని పెట్టుబడి మాత్రం 40 వేలకు దాటిందని పేర్కొన్నారు మిర్చి రైతుని కదిలిస్తే కన్నీలేనని ఎంతో ఆశతో సాగుచేసిన మిరప దిగుబడిలో నష్టం అదేవిధంగా గిట్టుబాటు ధర లేక మిరప రైతు అప్పుల్లో కూరుకు పోయాడని పేర్కొన్నారు పప్పు శనగ పరిస్థితి అధ్వానంగా ఉందని నేపథ్యంలో మండలాన్ని కరువుగా ప్రకటించి మండల రైతాంగానికి ఎకరాకు 50 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు కరువు ప్రకటన లో ప్రభుత్వం పారదర్శకత పాటించాలని నిత్యం కరువు గురవుతున్న మండలాన్ని విస్మరించడం తగదని పక్కన ఉన్న పత్తికొండ, క్రిష్ణగిరిలో కరువు ఉండి దేవనకొండలో పరిస్థితి బాగా ఉందనడం తగదని పేర్కొన్నారు మండలంలోని పైతట్టు గ్రామాలు వర్షాబావ పరిస్థితిలో తీవ్రంగా నష్టపోయిందని వారు పేర్కొన్నారు కావున మండలాన్ని కరువుగా ప్రకటించి రైతన్న ను ఆదుకోవాలని ,ఉపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో దేవనకొండ ,మాచాపురం, కుంకనూరు రైతులు బిఆర్ రంగన్న, చిన్నబండ్లి, సూరి రామాంజనేయులు, రంగన్న, లక్ష్మన్న, ఆంజనేయులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ

**పులివెందుల ఏప్రిల్ 03సూర్య న్యూస్:** నియోజకవర్గంలోని లబ్ధిదారులకు సీఎం సహాయక ఇది కింద మంజూరైన చెక్కులను గురువారం టిడిపి ఇన్చార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, సతీమణి మా రెడ్డి లత పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు



ఆరోగ్యానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుంది అని తెలిపారు. పేదలు ఇబ్బంది పడకుండా సీఎం సహాయక నిధి వరం లాంటిదనీ ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకుడు అమర్నాథ్ యాదవ్ పాల్గొన్నారు.

# బలపనూరు లో ఫ్రైడే- డ్రైడే పై అవగాహన

**సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య**

**సింహాద్రిపురం ఏప్రిల్ 03సూర్య న్యూస్ :** కోవరంగుట్టపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బలపనూరు గ్రామములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో దోమల నివారణ కొరకు సైఫోనోత్రిన్ పిచికారీ చేసి ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి ప్రజలకు దోమ కాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు వ్యాధి, ఫైలేరియా వంటి వ్యాధులు వచ్చునని ఫ్రైడే- డ్రైడే పాటించుట వలన దోమల వృద్ధిని అరికట్టవచ్చు అని, డ్రైడే పాటించు విధానం గురించి ఆయన ప్రజలకు తెలియజేశారు. ఇంటి లోపల బయట నిల్వ ఉన్న



నీటిలో దోమ గుడ్లు పెడతాయని గుడ్ల నుండి లార్వా, లార్వా నుండి దోమగా మారుటకు పది రోజులు సమయం పడుతుందని తెలిపారు. లార్వా దోమగా మారక ముందే నీరు నిల్వ ఉంచిన తొట్లు, బానలు, డ్రమ్ములు మొదలగు వాటి నుండి నీటిని పారబోసి వాటిని టెంకాయ పీచుతో బాగా శుభ్రపరిచి కడిగి ఆరబెట్టాలని ఆరబెట్టిన తరువాత వాటిలో నీటిని నింపుకొనవలెనని అన్నారు. ప్రతి శుక్రవారం ఇంటిని శుభ్రపరచుకుంటాం అందులో భాగంగా పైన తెలిపిన విధంగా వారమునకు ఒకసారి తొట్లు, బానలు, డ్రమ్ములు మొదలగు వాటిని శుభ్రపరిచిన లార్వాదశలోనే దోమల్ని నాశనం చేయవచ్చునని ఇది ఖర్చులేని విధానం సులభముగా చేసుకొనవచ్చునని తెలిపారు. ఊరిలో అందరూ ఒకే రోజు డ్రైడే ని పాటించిన యెడల దోమల్ని సమర్ధవంతంగా అరికట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమములో హెల్త్ సూపర్ వైజర్ ఖలీల్ బాషా, ఆరోగ్య కార్యకర్త గంగా దేవి, ఆశా కార్యకర్తలు శివ కామేశ్వరీ, సుదేష్ణ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం విషయంలో

# లోగుట్టు రట్టు చేయాలి

**రాయదుర్గం ఏప్రిల్ 03 సూర్య న్యూస్** పట్టణం లో కోటలో 400 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి విగ్రహాలను కదిలించిన తీరు హిందూ



మనోభావాలను దెబ్బతీశాయని గౌని ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. ఈ విషయమై ఈ రోజు రాయదుర్గం మీడియాకి ఆయన వీడియో విడుదల చేశారు.ఎంతో ప్రాముఖ్యం ఉన్న విగ్రహాలను కదిలించే విషయంలో ఉన్నత అధికారులకు, స్థానిక ప్రజలకు ఎందుకు చెప్పలేదో తెలపాలని పేర్కొన్నారు. రాయదుర్గం నియోజకవర్గ ప్రజలకు అనేక అనుమానాలకు తావిచ్చేలా ఈవో వ్యవహరించిన తీరు దుర్మార్గమన్నారు. 24 గంటల్లోగా ఆలయంలో జరిగిన విగ్రహాల కదలికలపై సీసీ ఫుటేజీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సమాచార హక్కు చట్టం ప్రకారం మేము సీ సీ టీవీ ఫుటేజీ సేకరించి భక్తుల ముందు ఉంచుతాం.దేవుడి సేవలో నియమింపబడిన వారు భయం,భక్తి తో విధులు నిర్వహించాలి కానీ,భయం భక్తి లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై మరియు విగ్రహాల చుట్టూ సీసీఫ్ పోసిన సమయంలో అక్కడ ఉన్న వారందరిపై చట్ట పరమయిన చర్యలు తీసుకోవాలని ఏమాత్రం వెనుకాడమని హెచ్చరించారు.ఎంతో చరిత్ర కలిగిన శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి మూలవిరాట్ విగ్రహాలను తొలగిస్తున్నప్పుడు జిల్లా కమిషనర్ కు మరియు స్థానిక ప్రజలకు తెలియకుండా ఇటువంటి ఉదంతానికి ఒడిగట్టడాన్ని గౌని ప్రతాపరెడ్డి తీవ్రంగా తప్పుపట్టారు. తాను ఈఓ కి కాల్ చేస్తే కనీసం స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన ఆలయ ఈఓ నరసింహారెడ్డి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. భక్తుల అనుమానాలకు దారి తీసిన విగ్రహాల కదలికల వ్యవహారం సీసీ ఫుటేజీల వీడియో విడుదల చేసి నిజా నిజాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు.గుప్త నిధుల కోసమే ఇలాంటి చర్యలకు ఎవరో పాల్పడుతున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేయడం వల్లే ఈ విషయం బయటపడిందని కాని లేకపోతే ఎవరికీ తెలిసే వారే కాదని, భక్తుల అనుమానాలకు సమాధానం చెప్పాల్సిన మరియు నివృత్తి చేయవలసిన భాధ్యత ఆ సమయంలో అక్కడున్న వారందరికీ ఉందని గుర్తు చేశారు.

## రెండవ రోజు ఆర్టీసీ ఉద్యోగులు నిరసన

**మడకశిర** : ఆర్టీసీ ఉద్యోగులు సమస్యల పరిష్కరించాలని కోరుతూ రెండవ రోజు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఆర్టీసీ లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం రెండవ రోజు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టినట్లు నేషనల్ యూనియన్ నాయకులు రామకృష్ణ, జై సింహా, సుబ్బరాయుడు తదితరులు తెలిపారు. 1/2019 సర్కులర్ అమలు చేయడం, అక్రమ సస్పెన్షన్ ఆపడం నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన పదోన్నతులు కల్పించడం అనారోగ్య సెలవులకు పూర్తి జీతం చెల్లించడం, పాత వైద్య శిబిరం పునరుద్ధరించడం, ఎలక్ట్రిక్ బస్సులు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, నైట్ అవుట్ అల్వేన్స్ 150 నుండి 400 రూపాయలు పెంచాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నేషనల్ మజ్దూర్ యూనియన్ సంఘం నాయకులు సభ్యులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు.

తహసిల్దార్ కార్యాలయంలో


## శాంతి సంఘ సమావేశం

**హిందూపురం** : స్థానిక శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు గురువారం శాంతి సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు మరియు తహసిల్దార్ వెంకటేశ్వర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ సూగూరు ఆంజనేయస్వామి దేవాలయం నందు రాబోవు శ్రీరామ నవమి పండుగకు చేయబోవు శ్రీరాముని కళ్యాణోత్సవం మరియు లంకాదహనం ఇతర కార్యక్రమాలు ఎటువంటి ఇబ్బంది లేకుండా జరుగుటకు అన్ని శాఖల వారు బాధ్యతాయుతంగా ఉండాలని, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. ఎలాంటి గొడవలు, దొంగతనాలు జరుగకుండా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్‌కు ఆదర్శ పాఠశాల

## విద్యార్థులు ఎంపిక

**పుట్టపర్తి రూరల్:** పుట్టపర్తి మండల పరిధిలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు జాతీయ ఉపకార వేతనాలు( నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్)కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్



రమేష్ బాబు తెలిపారు. 8వ తరగతి చదువుతున్న తన్మయి శ్రీ, పూజ లు ఎంపికయ్యారని వీరు నిరుపేద కుటుంబాలకు చెందిన వారని. అయితే చదువులో చక్కగా రాణిస్తున్నారని తెలిపారు. తన్మయిది పుట్టపర్తి ,వీరి తండ్రి ప్రసాద్ బాబు దినసరి కూలికి వెళ్లి కుటుంబ పోషణ చేస్తున్నారు. పూజా తండ్రి రాజశేఖర్ పుట్టపర్తిలో ఆటో తోలుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తూ, ఎన్ ఎంఎంఎస్ కు ఎంపికై వీరికి ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు ప్రభుత్వం బ్యాంక్ ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ పాఠశాల అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

జిల్లా ఎస్పీ ఆదేశాలతో రౌడీషీటర్లు, పాత కేసుల్లో

## నిందితులుకు కదిరి డిఎస్పి కౌన్సిలింగ్...

**అనంతపురం** : జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఆదేశాల మేరకు.. కదిరి పట్టణంలోని టౌన్ సర్కిల్ పోలీస్ స్టేషన్లో ఈరోజు రౌడీ షీటర్లు, పాత కేసులలో ఉన్న నిందితులకు కదిరి డిఎస్పి శివనారాయణస్వామి కౌన్సిలింగ్ నిర్వహించారు. మీ ప్రవర్తనపై నిరంతరం పోలీసుల నిఘా ఉంటుందని ఎలాంటి గొడవలకు వెళ్లిన సమ స్యలు సృష్టించిన ప్రేరేపించినా కారణమైనా వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.సత్ప్రవర్తనతో నడుచుకొని ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు

ప్రసిద్ధిగాంచిన వెంకటేశ్వర ఆలయానికి కళంకితం తెచ్చేలా వ్యవహరించిన ఈఓ నరసింహారెడ్డిపై

# కేసు నమోదు చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలి

బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చిందనూరు నాగరాజు

**రాయదుర్గం ఏప్రిల్ 03 సూర్య న్యూస్** పట్టణంలో కోటలో వెలసిన 400 ఏళ్ల చరిత్ర కలిగిన అతి పురాతన ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘోర అపచారం జరిగిందని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు ఆవేదన వ్యక్తం చేశాడు. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా ఈవో నరసిం హారెడ్డి వ్యవహరించడం దుర్మార్గమన్నారు. అనంతపురం జిల్లా ప్రెస్ క్లబ్ లో జిల్లా అధ్యక్షులు కాసాని నాగరాజు మరియు బీసీ సమన్వయ కమిటీ అధికార ప్రతినిధి శ్రీరాములు,జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప, ఆర్యవైశ్య మహాసభ,రాయలసీమ ఇంచార్జి చంద్ర మహేష్ తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. విగ్రహాలు కదులుతున్నాయన్న సాకుతో పై అధికారులకు,స్థానిక భక్తులకు ఎటువంటి సమాచారం కూడా ఇవ్వకుండా విగ్రహాలను తీసి ఎవరికి తెలియకుండా పున ప్రతిష్ఠించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. పాలకమండలి చైర్మన్ అధికారికంగా కాకపోయిన ఫ్యటీకీ తానే చైర్మన్ అంటూ దగ్గరుండి విగ్రహాలను తీసి ప్రతిష్ఠించే అధికారం ఆ నాయకుడికి ఎవరిచ్చారు అంటూ ప్రశ్నించారు. కనీసం ఈవో కూడా ఆ సమయంలో అక్కడ లేకపోవడం వివిధ అనుమానాలకు తావిస్తోందని





పేర్కొన్నారు. విగ్రహాలను తీసి ఏమి చేశారు అన్న విషయం సీసీ కెమెరా ఫుటేజీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విగ్రహాలను తీసిన సమయంలో విగ్రహాల కింద ఉన్న నిధులు దొరికినట్లుగా ప్రజల్లో జోరుగా చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. ఇంతటి ప్రాచుర్యమున్న ఆలయంలో విగ్రహాలను సాధారణ మనుషులు సైతం తాకడంతో అపచారం జరిగినట్లు ప్రజలు,భక్తులు చర్చించుకుంటున్నారన్నారు. రాయదుర్గం కి కీడు తెచ్చేలా ఈవో వ్యవహరించాడని తీవ్రంగా విమర్శించారు. భక్తులకు పై అధికారుల కు నిజ నిర్ధారణలు తెలిసేలా తక్షణమే సిసి కెమెరా ఫుటేజీ వీడియోలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆలయ ఈవో నరసింహారెడ్డి పై కేసు నమోదు చేసి తక్షణమే సస్పెండ్ చేయాలని చిందనూరు నాగరాజు డిమాండ్ చేశారు. రాయదుర్గం కు కీడు జరగకుండా తిరిగి ఆలయంలోని విగ్రహాలను పునః ప్రాణ ప్రతిష్ఠ జరిగేలా శాస్త్రబద్ధంగా అందరి సమక్షంలో నిర్వహించి ఆ దేవదేవుడి కరుణాకటాక్షాలు ప్రజలపై ఉండేలా యజ్ఞయాగాలు నిర్వహించాలని కోరారు. ప్రజలు భక్తుల్లో ఆలయంలో జరిగిన కీడుపై ఇంత చర్చ జరుగుతున్నప్పటికీ సంబంధిత బ్రాహ్మణ వర్గాలు, విశ్వహిందూ పరిషత్ పెద్దలు గాని,కూటమి మాజీ ఎమ్మెల్యే,ప్రస్తుత ఎమ్మెల్యే,ప్రతిపక్ష నాయకుడుగాని కనీసం నోరు మెదపకపోవడం ఏంటో అర్థం కావడం లేదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు హరి,రత్నమ్మ,జీలాన్ తదితర బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

ఎల్లార్తి లో వెలిసిన షేక్షావలి, శాషావలి దర్గాలను సందర్శించిన

## తెదేపా యువ నాయకులు గిరి మల్లేష్ గౌడ్

**హొళగుంద ఏప్రిల్ 03 సూర్య న్యూస్:** మండలంలోని ఎల్లార్తి గ్రామంలో వెలిసిన షేక్షావలి శాషావలి దర్గాలను గురువారం ఆలూరు నియోజకవర్గ తెదేపా యువ నాయకుడు గిరి





మల్లేష్ గౌడ్ సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకు ముందు ఆలూరు మండలం మర్కట్టు గ్రామం టిడిపి సీనియర్ నాయకుడు వెంకటేష్ కుమారుడి వివాహానికి ఆలూరు పట్టణం ఇబ్రహీం ఫంక్షన్ హాల్ లో వధువరులను కలిసి ఆశీర్వాదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం అభివృద్ధికి అందరూ తమవంతుగా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు,మరియు బీజేపీ, టిడిపి, జనసేన నాయకులు, సర్పంచులు వార్డుమెంబర్లు, బూత్, మండల, కన్వీనర్లు, క్లస్టర్ఇంచార్లు, మాజీ ఎంపిటిసి, మాజీ జెడ్పిటిసి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత టీఎన్ఎస్ఎఫ్, బీసీజి టీం ఆరు మండలాల కూటమి నాయకులు, రైతు సంఘాల నాయకులు,ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

జొన్నలు-హైబ్రిడ్ రకము (C 43/మహేంద్ర రకము)ప్రభుత్వ

## కనీస మద్దత్తు ధరకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**నంద్యాల ఏప్రిల్ 03 సూర్య న్యూస్:** ప్రస్తుతము జొన్నలు కనీస మద్దత్తు ధర క్వింటాలుకి రూ.3,371/- రైతులందరు జొన్నలను పౌర సరఫరాల సంస్థ ద్వారా ప్రభుత్వ కనీస



మద్దత్తు ధరకు విక్రయించవాలన్నారు.01.04.2025 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఇచ్చిన సర్కులర్ ఆదేశాల ప్రకారం నంద్యాల జిల్లాలో పండించిన జొన్నలు అయిన హైబ్రిడ్ రకము అయిన (C 43/మహేంద్ర రకము), జొన్నలను ప్రభుత్వ కనీస మద్దతు ధరకు రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయుటకు ఆదేశాలు జారీ చేయడం జరిగినదన్నారు. రైతులందరు తమ సమీప రైతు సేవా కేంద్రాల నందు e-crop మరియు e-kyc తో పాటు తమ పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. e-crop మరియు e-kyc తో పాటు తమ పేర్లను నమోదు చేయించుకున్న రైతులు మాత్రమే కొనుగోలుకు అర్హులని తెలిపారు. జిల్లాలోని రైతులందరికీ తెలియచేయుడం ఏమనగా, రైతులు తాము పండించిన జొన్నలను ప్రభుత్వం నిర్ణయించినటువంటి కనీస మద్దతు ధర క్వింటా కు రూ.3,371/- చొప్పున ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలకు లోబడి కొనుగోలు జరపాలన్నారు. హమాలీలను రైతులే ఏర్పాటు చేసుకుంటే హమాలీ ఖర్చులను ప్రభుత్వమే అదనంగా ఇస్తుందన్నారు. గోనే సంచులను మరియు జొన్నలను రవాణా చేయుటకు గల రవాణా ఖర్చులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ భరిస్తుందన్నారు. కొనుగోలు చేసిన వెంటనే ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర మొత్తాన్ని రైతుల బ్యాంక్ ఖాతాలో నేరుగా జమచేయడం జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశాన్ని జిల్లాలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ తెలిపారు.

## ఈ నెల 5న ఉచిత కంటి వైద్య శిబిరం

**హిందూపురం ఏప్రిల్ 03 సూర్య న్యూస్** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు రెడ్డి, శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలోని బాలాజీ థియేటర్ రోడ్డులో ఉన్న రోటరీ క్లబ్ హాలులో ఉదయం 9:00 నుండి ఒంటిగంట వరకు ఈ వైద్య శిబిరం జరుగుతుందన్నారు. పరీక్షలు అనంతరం అవసరమైన బాధితులకు కడప పుష్పగిరి కంటి ఆసుపత్రి లో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శుక్లములకు ఆధునిక ఆపరేషన్, మెల్లకన్ను ఆపరేషన్, రెటీనా, కార్నియా, గ్లూకోమా, టెరీజియం ఆపరేషన్ లతోపాటు కంటి ప్లాస్టిక్ సర్జరీ, చిన్నపిల్లల కంటే చికిత్స, కంటి నరముల చికిత్స, కాంటాక్ట్ లెన్స్ ఇతర చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కంటి జబ్బులతో బాధపడుతున్న బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## కర్నాటక మద్యం పట్టివేత ఒకరు అరెస్ట్



**హిందూపురం ఏప్రిల్ 03 సూర్య న్యూస్** అనంతపురం డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ హిందూపురం స్టేషన్ పరిధిలో తూమకుంటకు వెళ్ళు దారిలో సూగూరు గేటు నందు గురువారం ఉదయం రాబడిన సమాచారం మేరకు స్థానిక పట్టణం అంబేద్కర్ నగర్ కు చెందిన చిన్నబాబు కుమారుడు ప్రసాద్ వర్మ అను వ్యక్తి ఒక బజాజ్ ద్విచక్ర వాహనం మీద సుమారు 288 హయవార్డ్స్ విస్కీ కర్ణాటక రాష్ట్ర మద్యం (30 లీటర్లు) రవాణా చేయుచుండగా పోలీసులు అరెస్ట్ చేసినట్లు సీఐ లక్ష్మీ దుర్గయ్య పేర్కొన్నారు. నిందితున్ని రిమాండ్ కు పంపారు.ఈ కార్యక్రమంలో సీఐ సునంద,ఎస్ఐలు,సత్య నారాయణ, పృథ్వి, ఫరూక్, నరసింహా, వెంకటేష్, అంజి, శివ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల రాయదుర్గం

**రాయదుర్గం ఏప్రిల్ 03 సూర్య న్యూస్** ప్రతి సంవత్సరం జూన్ 1 నుంచి తరగతులు పునః ప్రారంభం జరుగుతున్న సందర్భం, కానీ దానిని నూతన విద్య చట్టం లో భాగంగా ఈ సంవత్సరం నుండి ఏప్రిల్ ఒకటి నుంచి ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతుల్ని ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా మధ్యాహ్నం భోజనం కూడా విద్యార్థులకు కల్పిస్తున్నారు, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కానుక విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్




పుస్తకాలు బ్యాగులు కూడా అందించడం జరుగుతుంది. అదేవిధంగా ప్రస్తుతం పదవ తరగతి పబ్లిక్ పరీక్ష రాసినటువంటి విద్యార్థులకు మొదటి సంవత్సరం అడ్మిషన్లు కూడా ఏడవ తారీకు నుంచి ప్రారంభించి ఆ రోజు నుంచే తరగతులు కూడా నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రధాన చార్యులు డాక్టర్ టి విజయలక్ష్మి గారు తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వంలో గ్రామాలకు మహర్దశ

మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్03 సూర్య న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో గ్రామాలకు మహర్దశ పట్టిందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. మైలవరం నియోజకవర్గం జి కొండూరు మండలం వినపాక గ్రామంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు గురువారం అభివృద్ధి పనులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ18.25 లక్షలతో నిర్మించిన సిమెంట్ రహదారులను ప్రారంభించారు. రూ18.40 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన 8 మినీ గోకులం షెడ్లను ప్రారంభించారు. ఒక్కో షెడ్ నిర్మాణానికి రూ.2.3లక్షలు ఖర్చుపుతుంది.ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన నిధులు రూ20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. మైలవరం నియోజకవర్గంలో



రూ.25 కోట్లతో రహదారుల అభివృద్ధి చేపట్టినట్లు వెల్లడించారు.ఎన్డీఏ కూటమి సర్కారు అధికారం చేపట్టిన వెంటనే గుంతల రోడ్ల మరమ్మతులు చేపట్టిందన్నారు. కొన్ని రహదారులు పునఃనిర్మించాల్సి ఉందన్నారు. ఇందుకు గానూ రూ.2000 కోట్లతో పూర్తి స్థాయిలో రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. దార్శనికులు సీఎం చంద్రబాబు పీ4 విధానంతో ఆర్థిక అసమానతలు తగ్గించి,పేదరికం లేని సమాజాన్ని తయారు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు.ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా ఏపీని మలచడంలో నారా లోకేష్ శ్రమిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేకమైన దృష్టి పెట్టారన్నారు. అమరావతి నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటుతో యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు, రైతులకు ఉపాధి-ఆదాయం లభించనుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తుల నుంచి అపూర్వమైన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.